# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 339 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ బుధవారం 7 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-







## అదే జరిగితే మా దేశం
# మరో పాకిస్థాన్
### హసీనా కుమారుడి ఆందోళన



**ఢాకా :** రాజకీయాల్లో ఆర్థికంగా సామాజికంగా ఒకటే తరహా అయిన ఈ రెండు దేశాలు మొదట్లో ఒకే విధమైన పాలనలో సాగాయి. కానీ, షేక్ హసీనా వచ్చాక బంగ్లా రాత మారింది. పలు రంగాల్లో ముందంజ వేసింది. మెరుగైన తలసరి ఆదాయం ఉన్న దేశంగా ఎదిగింది. జీడీపీలో అయితే భారత్ నే దాటేసింది. అలాంటి బంగ్లా ఇప్పుడు తీవ్ర రాజకీయ సంక్షోభంలో ఉంది. సైనిక పాలనలోకి వెళ్లింది. బంగ్లాదేశ్ 1971లో స్వాతంత్ర్యం పొందింది. 1975 మిగతా 2లో..

# మీరు మీ పని బాగా చేయండి



### అందరికీ ఫ్రీ అంటున్న బాబు...పూర్తిగా మారిపోయారా ?
### వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్ళండి..
### ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రండి
### కలెక్టర్లకు సీఎం చంద్రబాబునాయుడు సూచనలు

*చంద్రబాబుని 2009 ఎన్నికల వేళ ఆనాటి ఉమ్మడి ఏపీ సీఎం వైఎస్సార్ ఒక మాటతో విమర్శలు చేస్తూ వచ్చేవారు. అదేంటి అంటే ఆల్ ఫ్రీ బాబు అని. టీడీపీ అప్పట్లో అనేక ఉచిత పథకాలు మేనిఫేస్టోలో పెట్టింది. దాని మీద వైఎస్సార్ అలా సెటైర్లు వేసేవారు. ఆల్ ఫ్రీ బాబును నమ్మొద్దు అని జానాలకు కూడా చెబుతూ ఉండేవారు. కట్ చేస్తే చంద్రబాబు 2014లో అలాగే 2024లో ఎన్నో ఉచిత హామీలు ఇచ్చారు. వాటి అమలు సంగతి పక్కన పెడితే ఆయన పాలనలో మాత్రం కొత్తదనం చూపిస్తున్నారు. నేను మారాను అని పక్కాగా నిరూపించుకుంటున్నారు.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
చంద్రబాబు కలెక్టర్ల సమావేశం పెట్టి మరీ వారికి దిశా నిర్దేశం చేశారు. అదే సమయంలో వారికి ఫ్రీ హ్యాండ్ కూడా ఇచ్చారు. మీరు బాగా పనిచేయండి. వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్ళండి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రండి అని కలెక్టర్లకు బాబు చెప్పాల్సింది చెప్పారు. గతంలో అయితే ప్రతీ చిన్న విషయం మీద కూడా ప్రభుత్వం వైపు చూసేలా కలెక్టర్ల వ్యవస్థను మార్చారు. వారు జిల్లాలకు అత్యున్నత అధికారులు అయినప్పటికీ వారికి అంటూ కొన్ని విశేష అధికారాలు ఉన్నప్పటికీ రాజకీయంగానే జోక్యం ఎక్కువగా ఉండేది. దాంతో కలెక్టర్లు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఉండేది. అయితే చంద్రబాబు మాత్రం రాజకీయ జోక్యం లేకుండా చూస్తామని చెప్పారు. అంతే కాదు కలెక్టర్లు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకుని రాష్ట్ర ప్రగతికి దోహదం చేయాలని కోరారు. మంచి పాలనను అంతా కలసి అందిద్దామని ఆయన పిలుపు ఇవ్వడం విశేషం. బాగా పనిచేసే కలెక్టర్ల విషయంలో ప్రోత్సాహం ఉంటుందని వారిని ఉన్న చోటనే మరింత కాలం కొనసాగిస్తామని ఇది అభివృద్ధికి కూడా అవసరం అని బాబు చెప్పారు. అలాగే పాలనను చక్కగా సాగేలా జిల్లాల స్థాయిలో కలెక్టర్లు చూడాలని ఆయన కోరారు. అసమర్థ ప్రభుత్వం అన్న మాటను వినేందుకు తాను సిద్ధంగా లేనని బాబు చెప్పారు. సమర్థత ఎక్కడికక్కడ చాటు కోవాలని ఈ విషయంలో కలెక్టర్ల పనితీరుని సైతం మదింపు చేస్తామని బాబు మిగతా 2లో..

## వైసీపీ మీద
# పవన్ పంచ్‌లు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైసీపీ మీద ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. రాజకీయాల్లో నాయకులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అధినాయకుడు తప్పులు చేస్తే శిక్ష మాత్రం ఆ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు పడుతుందని ఆయన అన్నారు. వైసీపీ ఓటమి తరువాత ఆ పార్టీ నేతలు క్యాడర్ భరోసా కోల్పోయి ఇతర పార్టీలలో చేరుతూండడంతో పవన్ ఈ వ్యాఖ్యలు చేశారు అని అంటున్నారు. విశాఖలో స్థాయీ సంఘం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అయిదుగురు కార్పోరేటర్లు వైసీపీ మిగతా 2లో..

## ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా !

4

# వారణాసిలో ఘోరం
### కూలిన రెండు ఇళ్లు.. ఎనిమిది మంది సజీవ సమాధి



**వారణాసి :** యూపీలోని వారణాసిలో ఘోర ప్రమాదం వెలుగుచూసింది. కాశీ విశ్వనాథుని ఆలయ సమీపంలో అర్ధరాత్రి రెండు ఇళ్లు కూలిపోయాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది సజీవ సమాధి కాగా, మరో ఐదుగురు శిథిలాల కింద చిక్కుకుపోయి ఉంటారని సమాచారం. చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖోయా గల్లీ కూడలి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఎన్‌డిఆర్ఎఫ్, మిగతా 2లో..

# రెడ్‌బుక్ పేరు వింటేనే గజగజ



### జగన్, పేర్నిపై మంత్రి కీలక వ్యాఖ్యలు!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి నేతలకూ, వైసీపీ నేతలకూ మధ్య డైలాగ్ వార్ ఓ రేంజ్ లో నడుస్తున్న సంగతి తెలిసిందే. అధికార విపక్ష నేతల వరుస ప్రెస్ మీట్ లతో ఏపీ రాజకీయం వేడెక్కుతోంది. ప్రధానంగా వైసీపీ నుంచి మాజీమంత్రి పేర్ని నాని వరుసగా ప్రెస్ మిగతా 2లో..

# టీచర్‌లకు లోకేష్ గుడ్ న్యూస్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులు, ప్రధానంగా గవర్నమెంట్ టీచర్స్ విషయంలో గత ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుందనే విషయం తెలిసిందే! ఈ విషయాని మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు నాటి ప్రభుత్వ పెద్దలు కూడా ఒప్పుకుంటారని అంటుంటారు. ఫలితంగా.. నేడు వైసీపీ ఈ స్థాయిలో పరాజయం పాలైందని చెబుతుంటారు. ఈ సమయంలో లోకేష్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. అవును... గత ప్రభుత్వ హయాంలో మిగతా 2లో..

# బ్రిటన్‌లో జాగ్రత్త
### భారతీయులకు కేంద్రం హెచ్చరిక !



బ్రిటన్‌లో వలసలకు వ్యతిరేకంగా ఆ దేశస్తులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. బ్రిటన్‌లో భారతీయులు జాగ్రత్తగా ఉండాలని ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. లండన్ లోని భారత రాయబార కార్యాలయం పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తుందని పేర్కొంది. కాగా మిగతా 2లో..

## బంగ్లాలో హిందువుల
# ఊచకోత?
### భారతీయుల పరిస్థితిపై కేంద్రం క్లారిటీ!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**
బంగ్లాదేశ్‌లో గతకొన్ని రోజులుగా చోటుచేసుకుంటున్న ఆందోళనకర పరిస్థితులు తారాస్థాయికి చేరాయి. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో బంగ్లాదేశ్ అట్టుడికింది. ఈ నేపథ్యంలో... హింసను ఆపడంలో వైఫల్యం చెందిన షేక్ హసీనా ప్రభుత్వం వైదొలిగింది. ప్రధాని పదవికి రాజీనామా చేసిన ఆమె భారత్ కు చేరుకున్నారు. ఈ సమయంలో అక్కడున్న హిందువులు, మిగతా 2లో..

# మావాళ్లు ఆగమన్నా ఆగరు
### సుప్రీంకెళ్తామని జగన్ హెచ్చరిక ! కార్యకర్తల పరామర్శ...!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వైసీపీ కార్యకర్తలు, నాయకులపై జరుగుతున్న దాడుల పర్వం నేపథ్యంలో ఇవాళ పార్టీ అధినేత వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిగతా 2లో..

# వచ్చే రెండు రోజులు వర్షాలు




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణలో ఈరోజు రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హైదరాబాద్ తెలిపింది. వివిధ జిల్లాలకు రానున్న రెండు రోజుల పాటు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఉత్తర జార?ండ్ మిగతా 2లో..

## షర్మిల మాస్టర్ ప్లాన్
# వర్కవుట్ అయ్యేనా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. వచ్చే ఏడాది ఆమె రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపడతారని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఉంది. ప్రభుత్వానికి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఏడాదిన్నర సమయం ఇవ్వాలని షర్మిల నిర్ణయించినట్టు తెలుస్తోంది. అప్పటికి కూడా టీడీపీ, జనసేన పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజల్లో ఆ రెండు పార్టీలను ఎండగట్టాలని షర్మిల నిర్ణయించినట్టు సమాచారం. తద్వారా అధికార పక్షానికి తామే అసలైన ప్రతి పక్షంగా నిలవాలని షర్మిల భావిస్తున్నట్టు తెలుస్తోంది. పాదయాత్ర చేపట్టి ఎక్కడికక్కడ ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలని నిర్ణయించినట్టు సమాచారం. ముఖ్యంగా పాదయాత్ర చేపడితే వైసీపీ నుంచి పెద్ద ఎత్తున నేతలు కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో..

## మళ్లీ ఆసుపత్రిలో చేరిన
# ఎల్‌కే అద్వానీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**
బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని ఎల్ కే అద్వానీ మరోసారి ఆసుపత్రిలో చేరారు. ఆయన మళ్లీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు అద్వానీని దేశ రాజధాని ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి లో చేర్పించారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ వినిత్ సూరి ఆధ్వర్యంలో ఆయన అడ్మిట్ అయినట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఇక, న్యూరాలజీ విభాగం నిపుణులు మిగతా 2లో..

# విశాఖలో వైసీపీకి భారీ షాక్



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఎన్నికల్లో దారుణ ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న కార్యకర్తలకు, పార్టీ నేతలు షాకుల మీద షాకులిస్తున్నారు. ఓడిపోయిన పార్టీలో ఉండటం ఎందుకనుకుంటున్నారో లేదా, జగన్‌తో కష్టమని భావిస్తున్నారో తెలియదు కానీ, వైసీపీ నుంచి నేతలు బయటకు వచ్చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏకంగా 164 ఎమ్మెల్యే మిగతా 2లో..




(మొదటిపేజీ తరువాయి)

## మరో పాకిస్థాన్

వరకు హసీనా తండ్రి ముజిబుర్ రెహ్మాన్ అధ్యక్షుడు, ప్రధానిగా ఉన్నారు. ఆయనను మిలటరీ దారుణంగా చంపేసి అధికారం చేపట్టింది. అప్పటినుంచి 1991 వరకు సైనిక పాలనే. ఆ తర్వాత హసీనా, ఖలీదా జియాలు రంగంలోకి రావడంతో ప్రజాస్వామ్యం వర్ధిలింది. కానీ, మళ్లీ ఇప్పుడు భవితవ్యం గందరగోళంలో పడింది. హసీనా పరారు కావడంతో సైనిక జనరల్ పగ్గాలు చేపట్టాడు. కాగా, హసీనా కుమారుడు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణుడు, ఇదే రంగంలో తల్లికి సలహాదారుగా వ్యవహరించిన సాజీబ్ వాజెద్ జాయ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేవాడు. తీవ్రమైన బాధాతప్త హృదయంతో తన తల్లి సొంత దేశాన్ని వీడిపోయారని చెప్పుకొచ్చాడు. వాజెడ్ ప్రస్తుతం అమెరికాలో ఉన్నాడు. బంగ్లాలోని తాజా పరిస్థితులపై భారత్ లోని వివిధ మీడియా సంస్థలతో మాట్లాడారు.

## వారణాసిలో ఘోరం

స్థానిక పోలీసు బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను బయటికి తీసే ప్రయత్నాలు చేశాయి. ఈ ప్రమాదంలో గాయపడిన పలువురిని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నాలు వేగవంతం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం 4వ నెంబరు ద్వారం మూసివేయబడినట్లు అధికారులు తెలిపారు. ఆలయ సందర్శనకు వచ్చిన భక్తుల కోసం గేట్ నంబర్ 1 , 2 నుండి ప్రవేశం ఇవ్వబడుతుంది. ఈ ప్రమాద ఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. గాయపడిన వారిలో ముగ్గురు మహిళలు ఉన్నట్లు సమాచారం. పోలీసులు ఇచ్చిన పూర్తి సమాచారం మేరకు.. కూలిపోయిన రెండు ఇళ్లు రాజేష్ గుప్తా, మనీష్ గుప్తాలవిగా తెలిపారు. ఈ ఇల్లులు సుమారు 70 ఏళ్ల నాటివని చెబుతున్నారు. అర్ధరాత్రి సమయంలో రెండు ఇళ్లు కూలిపోవడంతో సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే పోలీసులకు విషయాన్ని చేరవేశారు. అధికారులకు సమాచారమిచ్చి వీధిలోకి వెళ్లే రహదారిని మూసివేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అధికారులు మైదాగిన్, గొదౌలియా నుండి ఆలయానికి వెళ్లే నాల్గవ నంబర్ గేట్ నుండి సందర్శకుల ప్రవేశ ద్వారాన్ని మూసివేశారు. ఘటనా స్థలంలో అధికారులు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.

## బ్రిటన్‌లో జాగ్రత్త

ఇంగ్లాండ్‌లో కొద్దిరోజుల క్రితం ఓ డ్యాన్స్ క్లాస్ పై దుండగులు విరుచు కుపడ్డారు. కత్తులతో ముష్కరులు దాడి చేయడంతో ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. ఈ ఘటన ఇంగ్లండ్‌లో అల్లర్లకు దారితీసింది. వలస వచ్చిన ప్రజలకు వ్యతి రేకంగా ప్రజలు ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారు. చిన్నారుల మరణాలకు కారణమైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇంగ్లండ్ లోని మాంచెస్టర్, నాటింగ్ హామ్, బెల్ ఫాస్ట్, స్టోక్ ఆన్ ట్రెంట్, బ్లాక్‌పూల్, లీడ్స్, బ్రిస్టల్, హల్, లివర్ పూర్ వంటి ప్రాంతాలకు కూడా ఈ నిరసనలు వ్యాపించాయి. ఈ సందర్భంగా పోలీసులకు, నిరసనకారుల మధ్య గొడవలు చోటు చేసుకుంటున్నాయి. ఆందోళనకారులు పోలీసులతో ఘర్షణకు దిగారు. పోలీసులపైకి రాళ్లు విసరడం, కొవ్వొత్తులు వెలిగించి విసరడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా శరణార్థులకు ఆశ్రయం కల్పిస్తున్న హోటల్ పైనా దాడి చేశారు. కాగా నిరసనకారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బ్రిటన్ కొత్త ప్రధాని కీర్ స్టార్మర్ అధికారులను ఆదేశించారు.

## ఎల్‌కే అద్వానీ

అద్వానీని నిశితంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బీజెపి అగ్రనేత అద్వానీ వయస్సు 96 యేళ్లు. వృద్దాప్యంలో ఉండడం వల్ల చిన్నపాటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయని.. కనుక ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదని డాక్టర్లు, నిపుణులు తెలిపారు. అద్వానీ గత నెల (జులై)లో కూడా ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. అంతేకాదు, ఆయన అంతకుముందు ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కూడా చికిత్స తీసుకున్నారు. బీజెపి నేత అద్వానీ 2002 నుండి 2004 వరకు ఉప ప్రధానిగా సేవలు చేయడంతోపాటు, 1999 నుండి 2004 వరకు కేంద్ర హోం మంత్రిగా కూడా పనిచేసిన అనుభవం ఉంది. పిఠాపురంలో వైసీపీకి బిగ్ షాక్: పవన్‌తో భేటీ కానున్న మాజీ ఎమ్మెల్యే నిలకడగానే ఆరోగ్యం.. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ.. 'బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ నేటి (మంగళవారం) ఉదయం ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలోని న్యూరాలజీ విభాగంలో అడ్మిన్ అయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం స్థిమితంగానే ఉంది. ఆయన్ని న్యూరాలజీ నిపుణులు, వైద్యులు నిశితంగానే పరిశీలిస్తున్నారు' అని అపోలో హాస్పిటల్ డాక్టర్లు పేర్కొన్నారు. అయితే, ఆయన సన్నిహిత కుటుంబసభ్యులు వృద్దాప్యంలో వచ్చే అనారోగ్య సమస్యల వల్ల ఆయనను ఆసుపత్రిలో చేర్చినట్టు తెలిపారు.

## మీరు మీ పని బాగా చేయండి

చెప్పారు. మరో వైపు మంత్రులకు కూడా చంద్రబాబు స్వేచ్ఛ ఇచ్చారు. ఎవరి మంత్రిత్వ శాఖలలో వారు పనిచేసుకునే వాతావరణం కల్పిస్తున్నారు. ఆయా శాఖల గురించి మంత్రులు ప్రెస్ మీట్లు పెడుతున్నారు. కీలక నిర్ణయాలను గురించి కూడా ప్రకటనలు చేస్తున్నారు. ఈ విధంగా చూస్తే మంత్రులు కానీ కలెక్టర్లు కానీ ఉన్నతాధికారులు కానీ బాబు నిర్ణయం కరెక్ట్ అంటున్నారు. సమిష్టిగా పనిచేయాలన్న బాబు వైఖరి పట్ల హర్షం వ్యక్తం అవుతోంది. దాంతో బాబు ఫ్రీ ఇచ్చేశారు అని అంటున్నారు. అయితే బాబు ఇచ్చిన ఈ ఫ్రీని వాడుకుంటూ మంచి పాలన అందించాల్సి ఉంది. లేకపోతే బాబు తనదైన పని తీరుని చూపిస్తారు. మార్కులు వేసి మరీ వెనక్కి పెట్టే అవకాశమూ ఉంది. ఉంచాలా.. తీసేయాలా? బాబుకు టెన్షన్! ఇలాంటి వాటిలో కీలకంగా ఉంది 'ఇంటింటికి రేషన్'. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంటింటికి రేషన్ పంపిణీ అవుతోంది. వాహనాల ద్వారా రేషన్‌ను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వంపై తన ముద్రపడేలా చూసుకోవాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన. ఇది మంచిదే. ఆయన ముద్ర పడాల్సిందే. ఎవరూ కాదనరు. ఎందుకంటే బాబు బ్రాండ్ ఉంటే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. అభివృద్ధి పథంలో నడుస్తుంది. విజన్ 2047 వంటి ప్రత్యేక కార్యక్రమాలు కూడా వెలుగు చూస్తాయి. కాబట్టి ఆయన ముద్రను అందరు కోరుకుంటారు. అయితే, ఇక్కడ సమస్య ఏంటంటే బాబు బ్రాండ్ లేదా తనదైన పాలన సంస్కరణల పేరుతో కొన్ని కొన్ని పథకాలను తీసేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ఇబ్బందిగా మారింది. ఏ ప్రభుత్వం వచ్చినా పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రయత్నం చేస్తుంది. కానీ ఒక్కొక్కసారి ఆయా ప్రభుత్వాలు వేసే అడుగులు కొంత వ్యతిరేకతను పెంచుతాయి. ఇలాంటి పరిణామాలు వైసిపి హయాంలో మనకు స్పష్టంగా కనిపించాయి. ఉదాహరణకు 'అన్న క్యాంటీన్' 2019 ఎన్నికలకు ముందే ప్రారంభించినప్పటికీ ప్రజలకు బాగా చేరువైంది. ముఖ్యంగా రక్షా కార్మికులు, ఆటో కార్మికులు, ఉద్యోగులు హాకర్లు ఇలా అనేకమంది ఐదు రూపాయలకే భోజనం చేయటం వల్ల వారికి ఎంతో మేలు జరిగింది. అయితే.. వైసీపీ వచ్చాక దీనిని తీసేసింది. ఇది ప్రజల్లో ముఖ్యంగా ఆయా వర్గాల్లో వైసిపిపై వ్యతిరేక భావనను పెంచేలా చేసింది. ఇలా ప్రజలతో ముడిపడిన కొన్ని పథకాలు తీసేయడం అనేది కొంత ఇబ్బందికర పరిణామం. అది జగన్ అయినా.. ఇప్పుడు చంద్రబాబు అయినా ఎవరికైనా వర్తించే సూత్రం. ఇలాంటి వాటిలో కీలకంగా ఉంది 'ఇంటింటికి రేషన్'. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంటింటికి రేషన్ పంపిణీ అవుతోంది. వాహనాల ద్వారా రేషన్‌ను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. అయితే తాజాగా వచ్చే నెల నుంచి దీన్ని నిలిపివేయాలని చంద్రబాబు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీని వలన నష్టం జరుగుతోందని అంటున్నారు. ఇది ప్రజలకు అందుబాటులోకి వచ్చేసిన వ్యవస్థ. గడిచిన 5 సంవత్సరాలుగా ప్రజలు దీనిని అందుకుంటున్నారు. ఇప్పుడు కూడా అందుకుంటున్నారు. కాబట్టి ఇలాంటి వాటిని తీసేసే విషయంలో కొంచెం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఈ వాహనాలపై ఆధారపడి రాష్ట్రంలో సుమారు 40 వేల మంది యువత డ్రైవర్లుగాను మరో 40 వేల మంది అటెండర్లు గాను ఉన్నారు. వాహనాలు ఆపేస్తే.. వీరి పరిస్థితి కూడా ఇబ్బందిలో పడే అవకాశం కనిపిస్తుంది. అదే విధంగా సచివాలయ వ్యవస్థ వైసిపి తీసుకొచ్చిన కీలక వ్యవస్థ. ఇప్పుడు వీటిని ఎత్తేస్తే ప్రజలకు ఇబ్బందులు తలెత్తడంతోపాటు అవినీతి పెరుగుతుందన్న వాదన కూడా వినిపిస్తోంది. అందుకే.. కొన్ని కొన్ని విషయాల్లో ఆచి తూచి వ్యవహరిస్తే మేలనే సూచనలు వినిపిస్తున్నాయి.

## పవన్ పంచ్‌లు

నుంచి జనసేనలోకి వెళ్ళి చేరారు. వారిని జనసేన విశాఖ జిల్లా అధ్యక్షుడు విశాఖ సౌత్ అసెంబ్లీ ఎమ్మెల్యే వంశీ క్రిష్ణ శ్రీనివాస్ మంగళగిరిలోని జనసేన పార్టీ ఆఫీసుకు తీసుకుని వచ్చారు. వారి మెడలో కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన పవన్ కళ్యాణ్ వైసీపీ మీద ఈ సందర్భంగా కామెంట్స్ చేశారు. వైసీపీతో రాజకీయంగా విభేదిస్తున్నామే తప్ప వ్యక్తిగతంగా ఏమీ లేదని అన్నారు. వైసీపీ ఓటమి వెనక నాయకుల తప్పు ఉందన్నట్లుగా ఆయన కామెంట్స్ చేశారు దాని ఫలితం క్యాడర్ చూస్తోందని అందుకే వారు వేరే అవకాశాలు వెతుక్కుంటున్నారు అన్న అర్థంలో పవన్ వ్యాఖ్యలు ఉన్నాయని అంటున్నారు. జనసేనలో క్యాడర్ కూడా అన్ని విధాలుగా ఎదగాలి అన్నది తన ఆశయం అని పవన్ అన్నారు. వారు రాజకీయంగానే కాదు ఇతరత్రా ఎదగాలని ఆయన కోరారు. విశాఖ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలవాలని ఆయన కోరుకున్నారు. జనసేనలో చేరిన కార్పొరేటర్లు అంతా పేదల కోసం పనిచేయాలని పవన్ సూచించారు. ప్రజా సమస్యలను ప్రస్తావించాలని అని అన్నారు. ఇక తాను తొందరలో విశాఖలో పర్యటిస్తాను అని ఆయన అన్నారు. విశాఖలో రియల్ ఎస్టేట్ కి సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయని పవన్ అన్నారు. అలాగే విశాఖలో పొల్యూషన్ ఆడిట్ ని నిర్వహిస్తామని పవన్ చెప్పారు. ఇదిలా ఉంటే వైసీపీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లతో పాటు కీలక నేతలు జనసేనలో చేరడం విశేషం. దాంతో స్థాయి సంఘం ఎన్నికల్లో కూటమికి విజయావకాశాలు పెరిగాయి. ఇప్పటికే టీడీపీలో తొమ్మిది మంది దాకా కార్పొరేటర్లు చేరారు. ఇపుడు జనసేనలో అయిదుగురు చేరారు. దాంతో మొత్తం 59 మంది కార్పొరేటర్ల మద్దతు ఉన్న వైసీపీ బలం జీవీఎంసీలో ఏకంగా 45కి పడిపోయింది. ఇందులో కూడా కొందరు జంప్ అవుతారని అంటున్నారు. కచ్చితంగా యాభై మంది దాకా ఉంటేనే స్థాయి సంఘం ఎన్నికల్లో గెలుపు సాధ్యపడుతుంది.

మౌనం కూడా రాజకీయమే.. పవన్ గురించి కొత్త విషయాలు..!

రాజకీయాల్లో మౌనం సమాధానం కాదు. అనేక సమస్యలు చుట్టుముట్టినప్పుడు సహజంగా నాయకులు స్పందిస్తారు. తమ వైఖరి ఏంటో చెబుతారు. తమ ఉద్దేశాలను కూడా ప్రజలకు వెల్లడిస్తారు. ఇది రాజకీ య నాయకులకు ఉన్న ప్రధాన లక్షణం. ఉదాహరణకు ప్రభుత్వంలో ఉండి కూడా చంద్రబాబు నాయుడు కొన్ని కొన్ని విషయాల్లో వెంటనే స్పందిస్తున్నారు. ఇటీవల బాపట్లలో టిడిపి కార్యకర్త పోలీసు కాలర్ పట్టుకున్నారన్న విషయం వెలుగులోకి వచ్చింది. అయితే.. చంద్రబాబు మౌనంగా కూర్చోలేదు వెంటనే స్పందించారు. వాస్తవం ఏంటి, జరుగుతున్న ప్రచారం ఏంటి అనే దానిపై ఆయన వీడియోతో సహా ప్రజల ముందు ఉంచారు. నిజానికి ప్రభుత్వంలో ఉన్న పార్టీగా స్పందించక పోయిన ఎవరూ ఏమీ అడగరు. కానీ అది పార్టీపై మచ్చ పడుతుందని భావించినప్పుడు లేదా వ్యక్తిగతంగా తన ఇమేజ్‌కు భంగం కలుగుతుందని భావించినప్పుడు చంద్రబాబు అనేక సందర్భాల్లో స్పందించారు. ఇప్పుడు ప్రభుత్వంలో ఉండి కూడా అదే పని చేస్తున్నారు. మరి ఇలాంటి విషయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను తీసుకున్నప్పుడు ఆయన మౌనంగా ఉంటున్నారు. ఎక్కడా స్పందించడం లేదు. ఇటీవల కాలంలో రెండు ముఖ్యమైన విషయాలు తెరమీదకి వచ్చాయి. ఈ రెండు విషయాలు కూడా పార్టీ పరంగా అదేవిధంగా వ్యక్తిగతంగా కూడా పవన్ పై విమర్శలు వచ్చేందుకు అవకాశం కల్పించాయి. వాస్తవానికి ఆ రెండు సమస్యలు తెర మీదకు వచ్చినప్పుడు పవన్ వ్యక్తిగతంగా కానీ సోషల్ మీడియా ద్వారా కానీ స్పందిస్తారని ఆ పార్టీ నాయకులు భావించారు. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం స్పందించలేదు. చాలా వ్యూహాత్మకంగా మౌనం పాటించారు. దీంతో అసలైన ఉద్దేశం ఏంటి అనేది రాజకీయ వర్గాల్లోనూ సోషల్ మీడియాలోనూ చర్చగా మారింది. ఇక ఆ విషయాలను పరిశీలిస్తే.. ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగాల్లో తరచుగా రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు యువతులు అదృశ్యం అయ్యారని దీనికి కారణం వాలంటీర్లేనని ఆయన చెప్పుకొచ్చారు. వైసిపి ప్రభుత్వం స్పదించలేదని అందుకే ఇంతమంది ఆడబిడ్డలు నానా కష్టాలు పడ్డారని తెలిపారు. వారు ఎక్కడ ఉన్నారో కూడా తెలియని పరిస్థితిని ఎదుర్కొంటున్నామని ఆయన పెద్ద ఎత్తున ప్రచారంలో చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా స్పష్టత ఇచ్చింది. రాష్ట్రం నుంచి 2019 - 2023 మధ్యకాలంలో 44 వేల మందికి పైగా మహిళలు అదృశ్యమయ్యారని, వీరిలో 44 వేల మంది మహిళలు వెనక్కి వచ్చారని కేవలం 635 మంది మాత్రమే రావాల్సి ఉందని లెక్కలతో సహా వివరించింది. ఏ ఏ సంవత్సరంలో ఎంత మంది మహిళలు అదృశ్యమయ్యారు? ఎంతమందిని వైసిపి ప్రభుత్వం వెనక్కి తీసుకొచ్చింది? దీనికి గాను అనుసరించిన వ్యూహం దీనికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీసులు వివరాలను కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. ఇంత జరిగిన తర్వాత పవన్ స్పందిస్తారని అందరూ అనుకున్నారు. కానీ ఆయన స్పందించలేదు. ఇక రెండో విషయం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ వివాదాలు, హత్యలు, దాడులు వంటి అంశాలు.

## రెడ్‌బుక్ పేరు వింటేనే గజగజ

మీట్లు పెడుతూ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. ఈ సమయంలో మంత్రి కొల్లు రవీంద్ర... మాజీ సీఎం వైఎస్ జగన్, పేర్ని నానిలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. అవును... ఏపీలో కూటమి నేతలు, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం పీక్స్ కి చేరుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.. వైసీపీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇందులో భాగంగా.. ప్రధానంగా బందర్ లో తన రాజకీయ ప్రత్యర్థి పేర్ని నానిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీలను దాచింది పేర్ని నాని అని ఆరోపించారు. ఇదే సమయంలో తన భద్రత పెంచాలంటూ మాజీ సీఎం జగన్, హైకోర్టును ఆశ్రయించడంపైనా రవీంద్ర స్పందించారు. పులివెందుల ఎమ్మెల్యేకు సీఎం తరహా సెక్యూరిటీ, ప్రధాని తరహా భద్రతా ఉండదనే విషయం తెలుసుకోవాలంటూ హితవు పలికారు. జగన్ తనకు సెక్యూరిటీ పెంచాలని అడుగుతుంటే... ఆయన నుంచి రక్షణ కావాలంటూ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారని రవీంద్ర వ్యాఖ్యానించారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని జగన్ కో పీక్కుని తింటే... సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారని, అది చూసి ఆ బ్యాచ్ తట్టుకోలేకపోతున్నారని అన్నారు. సుపరిపాలన కోసం సీఎం వాట్సప్ గ్రూపులు పెట్టుకోవాలని అధికారులకు సూచిస్తే... ఈ విషయాన్ని పేర్ని నాని వక్రీకరిస్తున్నారని.. పేర్ని నాని పాపాలు పండుతున్నాయని.. జగన్ పిచ్చికి తగ్గట్టే బందరు పిచ్చోడు పేర్ని నాని తయారయ్యాడని వెటకరించారు. ఈ నేపథ్యంలోనే రెడ్ బుక్ పేరు వింటేనే వైసీపీ నేతలు గజగజ వణికిపోతున్నరని చెప్పిన మంత్రి కొల్లు రవీంద్ర... అక్రమాస్తులు, దోపిడి, కుమారుడితో చేయించిన గంజాయి దందా.. ఇవన్నీ బయటకు వస్తాయని పేర్ని నానిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రజలకు కావాల్సిన సుపరిపాలన అందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు రవీంద్ర వెల్లడించారు. ఏపీలో ఎన్నికల ఫలితాలు పూర్తిగా రాకముందే కౌంటింగ్ కేంద్రం నుంచి కొడాలి నాని, వల్లభనేని వంశీ పారిపోయారని, వారిని దాచిందే పేర్ని నాని అనే అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఇక, హైదరాబాద్ లో అక్రమ ఆస్తులు కొనటానికి వెళ్తే ప్రజలు తరిమారని.. ఇలానే పేర్ని నాని పిచ్చి ప్రేలాపనలు పేలితే ఏపీ ప్రజలు కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.

## లోకేష్ గుడ్ న్యూస్

ఉపాధ్యాయులకు పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించడంతో పాటు ఇతర పనులు కూడా ఉండేవి! అందులో ప్రధానంగా... ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య సౌకర్యాల పర్యవేక్షణలో భాగంగా స్కూల్స్ లోని వాష్ రూమ్ ల ఫోటోలను తీసి ఇంటిగ్రేటెడ్ మెయింటెనెన్స్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో అప్ లోడ్ చేయాల్సి ఉండేది. అయితే... ఇకపై ఆ పని చేయాల్సిన అవసరం లేదని లోకేష్ చెప్పారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా స్పందించిన మంత్రి నారా లోకేష్... ఇకపై ఉదయానే పాఠశాలలో మరుగుదొడ్ల ఫోటోలు తీసి అప్ లోడ్ చేయాల్సిన పని ఉపాధ్యాయులకు లేదని తెలిపారు. ఈ విధానాన్ని ఆపేసినట్లు వెల్లడించారు. ఇదే సమయంలో... ఆ ఆప్షన్ ను సదరు యాప్ నుంచి తొలగించినట్లు వెల్లడించారు. అదేవిధంగా... టీచర్ల సమస్యలన్నింటినీ ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని అన్నారు! ఈ సందర్భంగా స్పందించిన లోకేష్... "ఇకపై ఉదయాన్నే మరుగుదొడ్ల ఫోటోలు తీసి అప్ లోడ్ చేసే పని ఉపాధ్యాయులకు లేదు. ఈ విధానాన్ని ఆపేశాం. ఈ ఆప్షన్ యాప్ నుంచి కూడా తొలగించాం. నాణ్యమైన విద్యను పిల్లలకు అందించండి. క్రమశిక్షణ, ఉన్నత విలువలతో విద్యార్థులను తీర్చిదిద్దండి. టీచర్ల సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత మేము తీసుకుంటాం" అని ట్వీట్ చేశారు. ఈ నేపథ్యంలో... తమ సమస్యను వెంటనే పరిష్కరించారంటూ ఉపాధ్యాయులు లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. త్వరలో మిగిలిన సమస్యలూ పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఊచకోత?

భారతీయుల పరిస్థితి ఏమిటి, ఇప్పుడెలా ఉందనే చర్చ తెరపైకి వచ్చింది. అవును... ప్రస్తుతం బంగ్లాలో భారతీయుల పరిస్థితి ఎలా ఉంది.. ఇదే క్రమంలో అక్కడున్న హిందువుల పరిస్థితి ప్రస్తుతం ఏమిటి అనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ సందర్భంగా... వాయిస్ ఆఫ్ బంగ్లాదేశీ హిందూస్ అనే సంస్థ సంచలన విషయాలు వెల్లడించింది. ఇందులో భాగంగా... క్షేత్రస్థాయిలో పరిస్థితులు అత్యంత దారుణంగా మారాయని, ఇక్కడ హిందువులను ఊచకోత కోస్తున్నారని తెలిపింది. బంగ్లాలో ఇప్పుడు హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు మొదలయ్యాయని అంటున్నారు. ఈ మేరకు అధికర అవామీ లీగ్ పార్టీ నేతలతో పాటు దేశంలోని హిందువులు, వారి ఆస్తులపైనా దాడులు తీవ్రమయ్యాయని చెబుతున్నారు. ఈ సందర్భంగా... ఆల్ ఐఎస్ ఆన్ బంగ్లాదేశ్ హిందూస్ అనే హ్యాష్ ట్యాగ్ నెట్టింట ట్రెండ్ అవుతోంది. ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి! ఈ సందర్భంగా... బంగ్లాదేశ్ లో నిజంగా విద్యార్థుల హక్కులు, రిజర్వేషన్ల గురించి.. షేక్ హసీనా పరిపాలనకు వ్యతిరేకంగానూ నిరసనలు తెలుపుతుంటే... ఈ మధ్యలో బంగ్లాదేశ్ లో హిందువులు ఎందుకు చంపబడుతున్నారంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. అక్కడ సామూహిక హిందూ మారణహోమం జరగడాన్ని చూస్తుంటే ఇది రాజకీయ నిరసన అని అనిపించడం లేదని నెటిజన్లు సందేహాలు వ్యక్తం చేశ్తున్నారు. బంగ్లాదేశ్ లో హిందువుల పరిస్థితి అలా ఉంటే... అక్కడున్న భారతీయుల పరిస్థితి ఏమిటనేది చర్చకు వచ్చింది. ఈ సమయంలో అక్కడి పరిణామాల గురించి విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందించారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ లో నెలకొన్న పరిస్థితులపై ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన అన్ని పార్టీల నేతలకు పరిస్థితి వివరించారు. బంగ్లాలో ఉన్న భారతీయులను తరలించేటంత ప్రమాదకరంగా పరిస్థితులు లేవని తెలిపారు. మరోవైపు బంగ్లాలో నెలకొన్న కల్లోల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని.. సరిహద్దు రాష్ట్రాలూ అప్రమత్తమయ్యాయి. ఈ మేరకు మేఘాలయలోని ఇంటర్నేషనల్ బోర్డర్ వెంబడి నిరవధిక కర్ఫ్యూ విధించారు. ఇదే సమయంలో... బంగ్లాలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా రెచ్చగొట్టే వీడియోలు షేర్ చేయవద్దని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. వాటిని వ్యాప్తి చేస్తే రాష్ట్రంలో అశాంతి రగిలే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

## మావాళ్లు ఆగమన్నా ఆగరు

వైఎస్‌ఆర్‌సీపీ నేతలు గింజుపల్లి శ్రీనివాసరావు, దేరంగుల గోపి, దేవిశెట్టి రామకృష్ణలను జగన్ పరామర్శించారు. జగ్గయ్యపేటలో టీడీపీ దాడిలో గాయపడి విజయవాడ సన్‌రైజ్ ఆసుపత్రిలో వీరు చికిత్స పొందుతున్నారు. వీరి పరామర్శ తర్వాత జగన్ మీడియాతో మాట్లాడారు. జగ్గయ్యపేటలోని నవాబ్ పేటలో ప్లాన్ ప్రకారమే టీడీపీ నేతలు 20 మంది కలిసి తమ కార్యకర్తలపై దాడి చేశారని జగన్ ఆరోపించారు. ఇలాంటి ఘటనలతో చంద్రబాబు ఏం సాధిస్తారని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై గవర్నర్ వెంటనే జోక్యం చేసుకోవాలని జగన్ కోరారు. హైకోర్టుకు.. అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని జగన్ ఎన్డీయే సర్కార్ ను హెచ్చరించారు. కొత్త ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రావడానికి కొంత సమయం పడుతుందని, కానీ చంద్రబాబు సర్కార్ విషయంలో ఆ వ్యతిరేకత చాలా వేగంగా వస్తోందని జగన్ తెలిపారు. సీఎంగా ఉన్న చంద్రబాబు పాలనపై దృష్టిపెట్టడం లేదని, మ్యానిఫెస్టో హామీల్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. నంద్యాలలోనూ తాజాగా ఓ రాజకీయ హత్య జరిగిందని, త్వరలో అక్కడ కూడా పర్యటిస్తానని జగన్ తెలిపారు. ఇవాళ మీరు అధికారంలో ఉండొచ్చు, రేపు తాము అధికారంలోకి వస్తామని జగన్ తెలిపారు. కానీ పరిస్థితి ఇలాగే కొనసాగితే మాత్రం తమ ప్రభుత్వం వచ్చాక వైసీపీ కార్యకర్తల్ని తాము ఆగమన్నా ఆగే పరిస్దితి ఉండదని జగన్ హెచ్చరించారు.

## వచ్చే రెండు రోజులు వర్షాలు

పరిసర ప్రాంతాలను ఆనుకొని బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వాయవ్యదిశగా కదులుతోందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ వాయుగుండం ప్రభావంతో వానలు పడే అవకాశం ఉందని అంచనా వేసింది. తేలికపాటి నుంచి మోస్తరు వానలకు ఛాన్స్ ఉందని పేర్కొంది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జనగాం, పెద్దపల్లి, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, ములుగు, కొత్తగూడెం, మెదక్, ఖమ్మం, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు వానలు పడే అవకాశం ఉందని అంచనా వేసింది. నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, సంగారెడ్డి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఛాన్స్ ఉందని పేర్కొంది. హైదరాబాద్‌లో అడుగుపెట్టనున్న 'ఏఐ' హైదరాబాద్ విషయానికొస్తే.. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఉరుములతో కూడిన ఈదురు గాలులతో కూడిన జల్లులను కూడా పడే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆగస్టు 10 వరకు నగరంలో వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటివరకు నైరుతి రుతుపవనాల సమయంలో తెలంగాణలో సాధారణం 401.8 మిల్లీమీటర్ల వర్షపాతం 487.6 మిల్లీమీటర్లు నమోదైంది. హైదరాబాద్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. నగరంలో సాధారణ వర్షపాతం 313 మిల్లీమీటర్లకు వ్యతిరేకంగా 295.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నిన్న అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 148.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్‌లో అత్యధికంగా బండ్లగూడలో 4.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

## వర్కవుట్ అయ్యేనా?

తీర్థం పుచ్చుకుంటారని షర్మిల విశ్వసిస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 2.80 శాతం ఓట్లను సాధించింది, వైసీపీలో సీట్లు దక్కని పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరి పోటీ చేశారు. రానున్న రోజుల్లో వైసీపీ మరింత బలహీనపడుతుందని షర్మిల భావిస్తున్నట్టు తెలుస్తోంది. వైఎస్ జగన్ విధానాలు, ఆలోచనలు నచ్చనివారు ఆ పార్టీని వదిలివేస్తారనే నమ్మకంతో షర్మిల ఉన్నారు. ఇప్పటికే వైసీపీకి పలువురు నేతల రాజీనామాలు కొనసాగుతున్నాయి. వైసీపీ నుంచి వచ్చేవారిని చేర్చుకోవడానికి టీడీపీ, జనసేన ఇష్టపడటం లేదని అంటున్నారు. బీజేపీ పరిస్థితి కూడా దాదాపు ఇంతే ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీని వీడి వచ్చేవారిపై షర్మిల దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుంటే.. పార్టీ బలపడిందని నమ్మకం కలిగిస్తే.. పార్టీలో చేరికలు కూడా కొనసాగుతాయని షర్మిల విశ్వసిస్తున్నారని సమాచారం. పార్టీని బలోపేతం చేయడానికి పాదయాత్ర చేయడమొక్కటే మార్గమని షర్మిల నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. పలువురు కాంగ్రెస్ నేతలు సైతం ఆమెకు ఇదే విషయాన్ని సూచించారని ప్రచారం జరుగుతోంది. గతంలో వైఎస్ జగన్ జైలుపాలయినప్పుడు వైసీపీ తరపున షర్మిల పాదయాత్ర చేశారు. అలాగే తెలంగాణలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఏర్పాటు చేసినప్పుడు కూడా పాదయాత్ర చేపట్టారు. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఆమె పాదయాత్రకు సిద్ధమవుతారని అంటున్నారు. దీనిద్వారా పార్టీ క్యాడర్ కూడా బలపడుతుందని షర్మిల విశ్వసిస్తున్నారు. అలాగే తన తండ్రి వైఎస్సార్ లెగసీని, ఆయన వారసత్వాన్ని తానే కొనసాగించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.

## విశాఖలో వైసీపీకి భారీ షాక్

సీట్లను కైవసం చేసుకుంది. ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో 151 స్థానాలను కైవసం చేసుకున్న వైసీపీ ఈసారి కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. అధికార వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. వైసీపీ కీలక నేతలు, మంత్రులు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం జరిగింది. 11 సీట్లలో మాత్రమే విజయం సాధించి ప్రతిపక్ష హోదా కూడా సాధించలేకపోయింది. వైసీపీ ఘోర ఓటమితో ఆ పార్టీలో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఒకొక్కరు ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేస్తున్నారు.విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. పబ్లిక్‌గా కూతురు పరువు తీసిన నాగబాబు నటుడు అలీ సైతం వైసీపీ ఓడిపోవడంతో రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. పార్టీ ఓడిపోవడంతో చాలామంది నాయకులు పార్టీ మారేందుకు చూస్తున్నారని తెలుస్తోంది. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు వైసీపీకి రాజీనామా చేశారు. తాజాగా విశాఖపట్నంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. ఐదుగురు కార్పొరేటర్లు వైసీపీకి గుడ్ బై చెప్పి జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. ఐదుగురు కార్పొరేటర్లతో పాటు పలువురు నేతలకు డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. పార్టీ కండువా కప్పి.. జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ బాధ్యతలు తీసుకున్న తర్వాత పార్టీలోకి ఇదే తొలి చేరికలని పవన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా వైసీపీ మనకు శత్రువు కాదు.. కానీ, వైసీపీ విధానాలతోనే జనసేన విభేధిస్తోందన్నారు.. నాయకుడు తప్పు చేస్తే.. శిక్ష కార్యకర్తలకు పడుతుంది. రాజకీయంగా, అన్ని రకాలుగా జనసేన నేతలు, కార్యకర్తలు ఎదగాలనే నేను కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో కూటమి గెలవాలని కోరుకుంటున్నానని పవన్ చెప్పుకొచ్చారు.

## ఎడిటర్ వాయిస్

# బిజెపి విన్యాసాలు

గత ఏడేళ్లగా అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఐఈఏ) బీమా ప్రీమియంపై 18 శాతం పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ స్ఫూర్తిదాయక పోరాటాన్ని కొనసాగిస్తోంది. బీమా రంగంలో జిఎస్‌టి భారాన్ని తగ్గించాలని ఉద్యోగులు, ఏజెంట్లతో కలిసి దేశ వ్యాప్తంగా 46 లక్షల పాలసీదారుల చేత ఆ నాటి ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీకి లేఖలు రాయించింది. దాదాపు 400 మంది పార్లమెంట్ సభ్యులను కలిసి వినతి పత్రాలను సమర్పించింది. అనేక రాష్ట్రాలలో ఉన్న ఆర్థిక మంత్రులను కలిసి ఈ అంశాన్ని జిఎస్‌టి కౌన్సిల్ లో చేపట్టమని అభ్యర్థించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు యూనియన్ తరపున వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. కేరళ, తమిళనాడు ఆర్థిక మంత్రులు జిఎస్‌టి కౌన్సిల్‌లో ఈ అంశాన్ని లేవనెత్తే ప్రయత్నం చేశారు. అయితే దానికి కేంద్రం అంగీకరించలేదు. గత పార్లమెంట్ లోనూ, ప్రస్తుత పార్లమెంట్ లోనూ అనేకమంది పార్లమెంట్ సభ్యులు ఈ అంశాన్ని ప్రస్తావించినా, జిఎస్‌టి కౌన్సిల్‌లో కేంద్ర అనుమతి లేకుండా ఏ ప్రతిపాదన ఆమోదం పొందే అవకాశం లేకపోవడంతో ఈ అంశం అపరిష్కృతంగానే ఉంది. ఆహారం, దుస్తులు, నివాసం తర్వాత, సామాజిక భద్రత ప్రజలకు ముఖ్యమైన అవసరం. సార్వత్రిక భద్రత లోపించిన మన దేశంలో బీమా రంగం ప్రజలకు సామాజిక భద్రత అందించే ముఖ్యమైన సాధనం. కనుక, ప్రభుత్వం బీమా రంగాన్ని ప్రోత్సహించాలి. పన్ను రాయితీలు ఇవ్వడం ద్వారా బీమా పథకాల ద్వారా పొదుపును ప్రోత్సహించాలి. అప్పుడు మాత్రమే బీమా పాలసీలను కొనుగోలు చేయడానికి బీమా చేయదగిన ప్రజలు ఆకర్షితులవుతారు. ఇది దేశంలో ఎక్కువ బీమా వ్యాప్తికి సహాయ పడుతుంది. పాలసీదారు అకాల మరణం సంభవించినప్పుడు అతని కుటుంబానికి అవసరమైన ఆర్థిక భద్రతను అందించడమే కాకుండా, దేశ నిర్మాణ కార్యకలాపాల కోసం ప్రజల దీర్ఘకాలిక పొదుపును పెట్టుబడి పెట్టడంలో ప్రభుత్వానికి సహాయం చేస్తుంది. జీవిత బీమా ఉత్పత్తులపై జిఎస్‌టి ని నిర్ణయించేటప్పుడు ప్రభుత్వం ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుంటుందని అందరూ భావించారు. జీవిత బీమా ఉత్పత్తులు, ప్రీమియంలపై అంత పెద్ద మొత్తంలో జిఎస్‌టి విధించడం పాలసీదారులపై భారం మోపడమే అవుతుంది. అంతేగాక వారి పొదుపును నిరుత్సాహ పరుస్తుంది. బీమా పరిశ్రమ వృద్ధికి ఇది ప్రతిబంధకంగా మారింది. దేశంలో అందరికీ సామాజిక భద్రత లేని పరిస్థితుల్లో, బీమా చేయించుకోవడం తప్పనిసరి అవుతుంది. అన్ని నిత్యవసర వస్తువులు, సేవలు జిఎస్‌టి పరిధిలోంచి తప్పిస్తున్న నేపథ్యంలో, బీమా ప్రీమియంపై ఇంత పన్ను భారం మోపడం సహేతుకంగా లేదని ఐఆర్‌డిఏ (బీమా నియంత్రణ సంస్థ) పూర్వ సభ్యులు నీలేష్ సాతే అభిప్రాయ పడ్డారు. ప్రపంచంలో ఏ దేశంలో కూడా బీమా ప్రీమియం మీద ఇంత పన్ను వేయట్లేదని, యాన్యుటీ పాలసీలపై కూడా ఇంత పన్ను భారమా అని నీలేష్ సాతే వాపోయారు. విలాస వస్తువులైన బంగారంపై 3 శాతం, నగిషీ చెక్కిన డైమండ్లపై 0.25 శాతం పన్ను విధిస్తూ, ప్రాణాధార మందులు, ప్రాణ వాయువుపై 12 నుండి 18 జిఎస్‌టి భారమా!! ప్రజలకు సామాజిక భద్రత, ఆరోగ్య బీమా సేవలు అందిస్తున్న బీమా రంగంపై 18 శాతం జిఎస్‌టి నా !! ప్రపంచంలో ఏ దేశంలో కూడా సామాజిక భద్రతపై 18 జిఎస్‌టి పన్ను లేదు. ప్రజల పొదుపుపై అధిక జిఎస్‌టి విధించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి!! 31 మార్చి 2023 నాటికి ఎల్‌ఐసి మన దేశ ఆర్థిక వ్యవస్థలో రూ. 43,97,204.59 కోట్ల పెట్టుబడులు పెట్టింది. ఇందులో రూ. 31,37,315 కోట్ల నిధులను కేంద్ర, రాష్ట్ర సెక్యూరిటీలలో, హౌసింగ్, నీటిపారుదల సౌకర్యాల కల్పన కోసం ఎల్‌ఐసి కేటాయించింది. దేశీయ బీమా రంగంలో ప్రయివేటు బీమా కంపెనీల ప్రవేశం జరిగి 24 ఏళ్ళు అయినా, ఎల్‌ఐసి ప్రీమియమ్ ఆదాయంలో దాదాపు 60 శాతం మార్కెట్ వాటా, పాలసీలలో 72 శాతం మార్కెట్ వాటాతో ఇప్పటికీ మార్కెట్ లీడర్‌గా ముందుకు సాగుతోంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# రైల్వేపై నిర్లక్ష్యం

విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో ఆదివారం ఉదయం ఆగి ఉన్న కోర్బా ఎక్స్‌ప్రెస్‌లో అగ్ని కీలలు పుట్టి ఒక ఎ.సి. బోగీ పూర్తిగా, రెండు బోగీలు పాక్షికంగా దగ్ధమయ్యాయి. రైల్వే సిబ్బంది అప్రమత్తం కావడంతో గండం గడిచింది. ప్రమాద సమయంలో రైలులో ఎవరూ లేని కారణంగా ప్రాణనష్టం సంభవించలేదు. జూన్‌లో పశ్చిమ బెంగాల్‌లో కాంచనగంగ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురి కావడంతో పది మంది మృత్యువాత పడగా 60 మంది వరకు క్షతగాత్రులయ్యారు. యుపిలో డిబ్రూగఢ్-చండీగఢ్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురై నలుగురు చనిపోగా 32 మంది గాయపడ్డారు. జంషెడ్‌పూర్ వద్ద హౌరా-ముంబయి ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన యాక్సిడెంట్‌లో ఇద్దరి ప్రాణాలు గాలిలో కలిసిపోగా 20 మంది గాయపడ్డారు. ఇవి కేంద్రంలో మోడీ నేతృత్వంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కొలువుతీరాక జరిగిన కొన్ని రైలు ప్రమాదాలు. ముందటేడాది ఒడిశాలో బహనాకా బజార్ స్టేషన్ వద్ద మూడు రైళ్లు ఢకొని 300 మందిని బలిదీసుకున్న అత్యంత విషాదం స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో జరిగిన అతిపెద్ద రైలు ప్రమాదాల్లో మూడవది. వరుసగా చోటు చేసుకుంటున్న రైలు ప్రమాదాలను చూస్తుంటే గత పదేళ్లల్లో బిజెపి ప్రభుత్వ వైఫల్యం కళ్లకు కడుతుంది. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ రైల్వే పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి పెద్ద ఉదాహరణ. ఆర్థిక మంత్రి రైల్వే బడ్జెట్ గురించి కనీసం తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించలేదంటే రైల్వేపైనా, ప్రయాణీకులపైనా బిజెపి సర్కారు ఎంత మాత్రం విలువ ఇస్తున్నదో అర్థమవుతుంది.

భారత రైల్వే ప్రపంచంలో అతిపెద్ద రైలు నెట్‌వర్క్ కలిగిన వ్యవస్థలలో నాల్గవది. ప్రతి రోజూ 22,500 రైళ్ల ద్వారా 2.40 కోట్ల మందిని గమ్యస్థానాలకు చేరుస్తోంది. అంతేకాకుండా 20.30 కోట్ల టన్నుల సరకును రావాణా చేస్తోంది. రైల్వే ద్వారా ఈ సంవత్సరం రూ.80 వేల కోట్ల ఆదాయం వస్తుందని బడ్జెట్‌లో అంచనా వేశారు. రైల్వే బడ్జెట్ రూ.2.75 లక్షల కోట్లుగా ప్రతిపాదించారు. రైల్వే నుంచి పెద్ద ఎత్తున ఆదాయం ఆర్జిస్తున్న ప్రభుత్వం భద్రతపై కనీస మాత్రం శ్రద్ధ పెట్టట్లేదనడానికి ఏళు ్లపూళ్లు సాగుతున్న ప్రాజెక్టులే నిలువెత్తు సాక్ష్యాలు. రైల్వేతో, దేశాభివృద్ధికి, ప్రజలకు ఉన్న అవినాభావ సంబంధం రీత్యానే గత ప్రభుత్వాలు రైల్వే బడ్జెట్‌ను ప్రత్యేకంగా చూశాయి. మోడీ రాగానే సాధారణ బడ్జెట్‌లో ఒక పద్దు కింద విలీనం చేసి ఆ వ్యవస్థకు ప్రాధాన్యత లేకుండా చేశారు. రైల్వేలో దశాబ్దాల నుంచి పర్మినెంట్ సిబ్బంది నియామకాల్లేవు. రెండు లక్షలకుపైన పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్‌లో ప్రభుత్వమే ప్రకటించింది. తగినంత సిబ్బంది లేకుండా, ఉన్న వారిపై అదనపు భారం



వేస్తూ రైల్వేని నడపడం శ్రేయస్కరమేనా? ఇప్పటికీ సిబ్బంది కాపలా లేని 559 లెవెల్ క్రాసింగ్‌లు ఉన్నాయంటే ప్రజల భద్రత గాలిలో పెట్టిన దీపమేనని అర్థమవుతుంది.

దేశంలో ఏడాదికి సగటున 54 రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయి. ప్రమాదం జరిగిన ప్రతిసారీ మానవ తప్పిదాలుగానో, సాంకేతిక కారణాలుగానో, ఉగ్ర కోణంగానో పేర్కొని ఒకరిద్దరిపై చర్యలు తీసుకొని మమ అనిపించి ప్రభుత్వ వ్యవస్థాగత వైఫల్యాలను కప్పిపెట్టడం రివాజైంది. రైల్వే ప్రక్షాళనకు ఎన్నో అధ్యయనాలు, విచారణ నివేదికలు ఉన్నా ఆ వైపు చూడట్లేదు. రైల్వే భద్రత కోసం ఉన్న డిఆర్‌ఎఫ్, ఆర్‌ఎస్‌ఎఫ్, ఆర్‌ఆర్‌ఎస్‌కె నిధులు రావట్లేదని కాగ్ ఎత్తి చూపిందంటే మోడీ ప్రభుత్వానికి ప్రయాణీకుల ప్రాణాలంటే లెక్క లేదని తెలుస్తుంది. మోడీ సర్కారు రైల్వే ప్రైవేటీకరణ దిశగా దూసుకెళుతోంది. ప్రైవేటు రైళ్లకు గ్రీన్ సిగల్ ఇచ్చింది. రైల్వే స్టేషన్లను, డిజిటలైజేషన్‌ను, రైల్వే భూములను, రైలు బోగీల నిర్మాణాలను, అదానీ, అంబానీ, ఇతర కార్పొరేట్లకు అప్పగిస్తోంది. వందే భారత్, బుల్లెట్, మెట్రో ట్రైన్‌ల వంటివి అందులో భాగమే. జనరల్, స్లీపర్ కోచ్‌లను తగ్గించి, ఎ.సి. కోచ్‌లను పెంచి రైళ్లను సామాన్యులకు, పేదలకు దూరం చేస్తోంది. రోగులు, వృద్ధులు తదితర కేటగిరీలకు రాయితీలను ఎత్తేసింది. బెంబేలెత్తిస్తున్న రైలు ప్రమాదాల కట్టడికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ చేపట్టాలి. ప్రజల బతుకులో అంతర్భాగమైన రైల్వే వ్యవస్థను కాపాడుకోడానికి ప్రజలూ కంకణధారులు కావాలి.

## హెల్త్ వాయిస్

# స్పర్శ... సాంత్వన!




స్పర్శ అంటే తాకడం. అది- తనువుకు తనువుకుబీ తనువుకు మనసుకు మధ్య మాత్రమే కాదు... అనేక ఇంద్రియాలకు ఆనుసంధాన వారధి. దాని శక్తి అమోఘం, అమేయం. భౌతికమైన అనుభవం, మానసికమైన అనుభూతి, ఆధ్యాత్మికంగా పరిణతిలతోపాటు మనసును, ప్రకృతిని పులకింపజేయడం, రంజింప చేయడం స్పర్శ లక్షణం. అమ్మ స్పర్శలో బిడ్డకు ధైర్యం, నమ్మకం, భరోసా, ప్రేమ, అభిమానం ఇంకా ఎన్నో అనుభూతులతో సాంత్వన కలుగుతుంది. ఏదైనా బాధతో అంతవరకూ గుక్కపట్టి ఏడుస్తున్న బిడ్డకు అమ్మ చేతి స్పర్శ తగలగానే ఆ ఏడుపు స్థాయి సగానికి తగ్గిపోతుంది. తనకిక ఏ భయం ఉండదనే భరోసా దొరుకుతుందా స్పర్శలో ఆ బిడ్డకు. పురాణాలను పరిశీలిస్తే... శ్రీరాముడి పాద స్పర్శతో రాయి అహల్యగా మారింది. చేతి స్పర్శతో ఉడుత జీవితం చరితార్థమైంది. పరిష్వంగంలోని అనుభూతిని సంపూర్ణంగా అనుభవించిన ఆంజనేయుడి జన్మ ధన్యమైంది. మునులు, రుషులు ప్రేమతో స్పృశిస్తే అది ఆశీర్వాదం అయ్యేది. ఎన్నో శుభాలు జరిగేవి. అలసిన శరీరాన్ని పిల్ల తెమ్మెర స్పర్శ సేద తీరుస్తుంది. చలికి వణికే ప్రకృతిని సూర్యకిరణ స్పర్శ చైతన్య పరుస్తుంది. వేసవి ఎండలతో వేడెక్కిన పుడమి మేనును స్పృశించే తొలకరి చినుకులో అమృతత్వముంది. అనాదరణతో విసిరివేతకు గురై భూమిలో నిద్రాణమై ఉన్న బీజాలకు ఆ చినుకు స్పర్శ ప్రాణదాత అవుతుంది. చంద్రుడి వెన్నెల స్పర్శ ఎన్నో పూలు వికసించడానికి దోహదపడుతుంది. ఆ పూల సువాసనల స్పర్శ లోకంలో అనేక తావులలో గిలిగింతలు, పులకింతలకు కారణమవుతుంది. జగతిని జాగృతం చేసి ఆనందడోలికల్లో ఓలలా డిస్తుంది. మైమరపింప చేస్తుంది. నిదురలోకి జారుకునేలా చేసే స్పర్శను జోకొట్టడం అంటారు. ఆ ప్రక్రియలో సున్నితంగా తగిలే ఎదుటి వ్యక్తి కరస్పర్శ తనువుకు లాలననిస్తుంది మనసుకు హాయినిస్తుంది. ఫలితంగా కమ్మటి నిద్రకు స్వాగతం పలుకుతుంది. మేల్కోవడానికి దోహదం చేసేదీ స్పర్శే. లేలేత సూర్యకిరణాలు జగతిని స్పృశిస్తే జీవకోటి మేల్కొంటుంది. కష్టాలు, సమస్యలతో సతమతమయ్యే మనిషి మనసును ఏవైనా మధురమైన మాటలు స్పృశిస్తే ఆ బాధ నెమ్మదిస్తుంది. మనసు తేలికవుతుంది.

కవుల కావ్యాల్లో స్పర్శ అంశాన్ని స్పృశించడం మరిచిపోలేదు. నది ఒడ్డున బాతులు తలలు రెక్కల్లో దూర్చి నిద్రిస్తున్నాయి. (అది వాటి సహజ స్వభావం) ఆ స్థితిలో ఉన్న బాతులను చూసిన ఊరి కావలివారు ఉషోదయ కాలంలో స్నానం కోసం వచ్చిన పండితులు వారి వస్త్రాలను పిండి(పిడిచి), అక్కడ పెట్టి మరిచిపోయరని భావించారు. వాటిని వారిళ్లలో అప్పగించాలని తియ్యబోయి చెయ్యి వెయ్యగానే ఆ స్పర్శకు బాతులు ఉలిక్కిపడి నిద్రలేచి, టపటపా రెక్కలు కొట్టుకుంటూ ఒక్కసారిగా గోలగా అరిచి ఈదుకుంటూ వెళ్లిపోయాయట. ఇంత మనోహర వర్ణన శ్రీకృష్ణదేవరాయల ఆముక్తమాల్యద కావ్యంలోది. కళ్లు కనబడనివారు సైతం స్పర్శామాత్రం చేత అనుభూతి చెందే కళ ఒకటుంది. అదే శిల్పకళ. స్పర్శ ఆధారంతోనే అంధులకు చదువుకొనే అవకాశం కలిగించిన మహానుభావుడు లూయీ బ్రెయిలీ. మనిషి ఆప్యాయంగా స్పృశించే స్పర్శకు పశువులు పులకించిపోతాయి. పరవశత్వానికి లోనవుతాయి. మచ్చికవుతాయి. స్నేహంగా మెలుగుతాయి. మొక్కలు, చెట్లను ఆప్యాయంగా స్పృశిస్తే ఏపుగా పెరిగి చక్కనైన ఫలసాయాన్నిస్తాయని వృక్షాలమీద పరిశోధనలు చేసిన జగదీష్ చంద్రబోస్ నిరూపించారు. ఎలా చూసినా, స్పర్శ సృష్టికి ప్రేరకం. ప్రేమకు కారకం. అనుభూతికి నిదర్శనం.

## కిడ్స్ వాయిస్

# చెలిమి... కలిమి!




సమాజంలోని వివిధ సంబంధ బాంధవ్యాలను ఒకే పుష్పగుచ్ఛంలోని అనేక రకాల పూలతో పోల్చవచ్చు. ఆయా సంబంధాలు వెదజల్లే ప్రేమ సౌరభాలతో సమాజం నిత్య నూతనంగా పరిమళిస్తుంది. తల్లిదండ్రులు పిల్లలపై వాత్సల్యాన్ని కురిపిస్తారు. రక్తసంబంధీకులు బాధ్యతను ప్రదర్శిస్తారు. బంధువులు ఆప్యాయతను కనబరుస్తారు. అగ్నిసాక్షిగా ఒక్కటైనవారు ప్రేమను పంచుతారు. కుటుంబ సభ్యులందించే ఆప్యాయత ఆదరణలతో పాటుగా ఎప్పటికీ వాడిపోని సంతోష కుసుమాలను పుష్పిస్తుంది స్నేహ పారిజాతం. చిన్న చిరునవ్వు అపరిచితుల మధ్య స్నేహానికి బీజం వేస్తుంది. ఒక స్వల్ప సాయం స్నేహలత విస్తరించడానికి ఆలంబనగా నిలుస్తుంది. ఇద్దరు మనుషుల మధ్య అలా మొదలైన స్నేహబంధాన్ని బలంగా నిలిపేది నిష్కల్మషత్వం. కల్మష స్వభావం కటిక విషంతో సమానమైనది. స్నేహం చెరుకు గడలా మధురంగా ఉండాలంటే మిత్రుల హృదయాల్లో నిర్మలత్వం నిలువెల్లా ప్రసరించాల్సిందే. జన్మతః మనందరిలో ఉండే స్వార్థం, అసూయ వంటి తామస గుణాలు బలంగా వీస్తున్నప్పుడు స్నేహ దీపాన్ని ఆరకుండా నిలుపుకొనేందుకు స్నేహితులు ప్రయత్నించాలి. స్నేహం- రెండు అక్షరాలు. ప్రాణం రెండక్షరాలే. విచిత్రం ఏంటంటే కుటుంబంలోని ఏ ఒక్క బంధాన్ని ప్రాణంతో ముడివేసి పలకలేం. స్నేహితులను మాత్రమే ప్రాణమిత్రులంటాం. ప్రాణప్రదంగా చూసుకుంటాం. రహస్యాలను పంచుకుంటాం. ఓదార్పును అందుకుంటాం. స్నేహం ఒక విచిత్రమైన సంబంధం. స్నేహితులు ప్రేమను పంచుతూనే మనపై పెత్తనం చెలాయిస్తారు. వారిది అధికార దర్పం కాదు ఆత్మీయత, మమకారం నిండిన స్నేహ స్వభావం. లింగ భేదం వయో తారతమ్యం ఎరుగని స్నేహం జీవితాంతం మనల్ని సంతోష కెరటాలపై ఓలలాడించే కాలప్రవాహం. ప్రాణస్నేహితుల సాహచర్యంలో గడిపే క్షణాలు జీవితంలో ఒక దశ దాటాక తరచుగా నెమరు వేసుకునే తీయని జ్ఞాపకాలుగా మారతాయి. మిగతా సమయాలలో కన్నా చిన్ననాటి స్నేహితుల సమక్షంలో ఉన్నప్పుడు వయస్సు తక్కువగా కనిపిస్తుందని ఒక అభిప్రాయం. తరచుగా స్నేహితుల సామీప్యంలో గడపడం వల్ల శారీరక రుగ్మతలు నయమై ఆరోగ్యం సిద్ధిస్తుందని వైద్య నిపుణుల సూచన. స్నేహంలోని మధురిమలను ఆస్వాదించడానికి శ్రీమహావిష్ణువంతటివాడు కృష్ణావతారాన్ని అనువుగా చేసుకున్నాడు. బాల్య సఖులతోపాటు తిరిగిరాని బాల్యాన్ని తరిగిపోని అల్లరి చేష్టలతో నింపి గోకులంలో వేడుక చేశాడు. మనుషుల్ని ఎదుటివారు అంచనా వేయడానికి కొంతవరకూ స్నేహితులు కూడా కొలమానం అవుతారు. 'నీ స్నేహితులెవరో చెబితే నీ వ్యక్తిత్వం ఎలాంటిదో చెప్పగలను' అన్నది సుప్రసిద్ధ వాక్యం. బాల్యంలో అల్లరి చేష్టలకు పరిమితమైన స్నేహితులే యవ్వనంలో మార్గనిర్దేశకులుగా మారతారు. మానవ సంబంధాలన్నింటిలోనూ స్నేహం సరళంగా ఇమిడిపోతుంది. భార్యాభర్తలిద్దరూ స్వచ్ఛమైన స్నేహితులుగా మసలుకోవాలని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. సీతారాముల మధ్య దాంపత్య సంబంధమే కాక ఒకరిని విడిచి మరొకరు ఉండలేని అపరిమితమైన స్నేహం ఉంది. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహంగా ఉండాలని చెబుతారు. చిన్నారులకు మనోవికాసం జరగాలంటే అమూల్యమైన స్నేహ స్వభావాన్ని తరుణ వయస్సు నుంచే అలవాటు చేయాలి. మిత్రత్వం ప్రజల హృదయాల మధ్య వారధిగా నిలిచి మానవతా పతాకాన్ని ఆవిష్కరిస్తుంది.

## భక్తి వాయిస్

# నూరేళ్ల జీవితానికి...

మనిషికి భగవంతుడు ప్రసాదించిన శరీరం ధర్మాచరణ కోసమే అని ప్రాచీనుల ఉపదేశం. ఎన్ని విధాలుగా కృషి చేసైనా మనిషి తన శరీరాన్ని కాపాడుకోవాలే గాని, నాశనం చేసుకోరాదు. శరీర రక్షణకు మార్గాన్ని చూపే ప్రాచీన ఆరోగ్యశాస్త్రమే ఆయుర్వేదం. ఆయువు నాలుగు విధాలని మునుల వాక్కు. మొదటిది సుఖాయువు. శారీరకంగా, మానసికంగా సరైన పద్ధతిలో ఉండటం సుఖాయువు. రెండోది దుఃఖాయువు. రోగాలతో కష్టంగా బతుకును ఈడ్వటం దుఃఖాయువు. మూడోది హితాయువు. అంటే సకల ప్రాణుల హితాన్ని కోరడం, చక్కని అలవాట్లు, దానం చేయడం, పూజ్యులను గౌరవించడం వంటివి హితాయువులు. నాలుగోది అహితాయువు. అందరినీ కరుణతో చూడకుండా, తన స్వార్థం కోసం ఇతరులకు హాని తలపెట్టడం అహితాయువు. ఆయుర్వేదానికి మూలపురుషుడు ధన్వంతరి. ధనువు అంటే శరీరం. దాని అంతరంలో(లోపల) ఎలాంటి మార్పులు జరుగుతున్నాయో తెలుసుకొని, సరైన చికిత్సల ద్వారా దేహాన్ని కాపాడుకోవడమే ఈ పదానికి సరైన నిర్వచనం. స్వర్గలోకవాసులైన దేవతలు అమృతం తాగినవాళ్లే అయినా, వారికీ శారీరక బాధలుంటాయి. శత్రువులతో పోరాటాలు జరిపినప్పుడు వారి శరీరాలూ గాయాలకు, ఇతర బాధలకు గురి అవుతాయి. అందువల్ల బ్రహ్మదేవుడు దేవతల శారీరక రక్షణ కోసం 'ధన్వంతరి'ని సృష్టించాడని, ఆయన అవసరమైన సమయాల్లో దేవతలకు చికిత్సలు చేసేవాడన్నది శాస్త్ర ఉపదేశం. ధన్వంతరి సాక్షాత్తు విష్ణువు అంశతో జన్మించాడని, క్షీరసాగరమథన సమయంలో అవతరించాడనీ బ్రహ్మావైవర్త పురాణం చెబుతోంది. ధన్వంతరి సకలమంత్ర,



తంత్ర శాస్త్ర విశారదుడని, గరుత్మంతుడి శిష్యుడని, శంకరుడి అనుగ్రహంతో మహిమోపేతుడై లోకాలను కాపాడుతున్నాడనీ ప్రాచీన శాస్త్ర వచనం.

పూర్వం మానవుల హృదయకోశ, శ్వాసకోశ, గర్భకోశాలను, వివిధ నాడుల సంచారాన్ని చక్కగా పరిశీలించి చికిత్సలు చేసేవారని పెద్దల ద్వారా తెలుస్తోంది. శల్య, శాలక్య, కాయ, అగద, కౌమారభృత్యం, రసాయనం, వాజీకరణం వంటివి ఆయుర్వేదంలో కొన్ని చికిత్సా విధానాలు. ప్రకృతిలో అమూల్య వనరులైన తీగలు, పువ్వులు, చెట్లు, దుంపలు, కాయలు, లోహాలు, తైలాలు, ప్రాణుల శరీర రక్షణకు తోడ్పడతాయన్నది మునుల మాట. ప్రాచీన కాలం నుంచి ఎందరో మునులు తమ పరిశోధనల ద్వారా సాధించిన ఫలితాలను శాస్త్ర గ్రంథాల రూపంలో లోకానికి అందించి, ఎంతో ఉపకారం చేశారు. రోగపరీక్ష మొదట జరగాలని, ఆ తరవాత దానికి అనుగుణంగా ఔషధాలను ఇవ్వాలని, వైద్యుడికి ఆరోగ్యశాస్త్రంపై పూర్తి అవగాహన ఉండాలనీ చరకసంహిత చెబుతోంది. వైద్యుడు అందరిపట్ల మైత్రిని, కరుణను కలిగి ఉండాలని, రోగులను సహానుభూతితో పరీక్షించి, చికిత్స చేయాలని, ఇలా వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి. రోగులకు వైద్యుడిపై విశ్వాసం ఉండాలని, ఆ నమ్మకం వల్లే రోగాలు దూరమవుతాయనీ శాస్త్రకారుల మాట.

దినాంతంలో(రాత్రివేళ) పాలు తాగాలని, నిశాంతంలో(వేకువజామున) నీరు తాగాలని, భోజనాంతంలో(భోజనం తరవాత) మజ్జిగ తాగాలని, వీటిని పాటించేవారికి వైద్యుల అవసరం ఉండదు అన్నది శాస్త్రవాక్యం. భగవద్గీతలో సైతం యుక్తాహారం, యుక్త విహారం, యుక్తమైన నిద్ర ఒక యోగమని కృష్ణుడు బోధించాడు. శాస్త్రాల్లోని సూచనలు పాటిస్తూ, నియమపూర్వకంగా ఉంటే, మనిషి నూరేళ్లు బతుకుతాడనే మాట నిత్యసత్యం!

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ ఆగస్టు/7/2024




www.viswamvoice.com

### రిపోర్టర్ రాజు మృతికి
## పలువురు సంతాపం



**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :** కామెర్ల వ్యాధితో విశ్వం వాయిస్ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ ఖండవిల్లి డేవిడ్ రాజు అకాల మరణం పట్ల పలువురు రాజకీయ నాయకులు వారి కుటుంబీకులకు సంతాపం తెలిపారు. గత కొన్ని రోజులుగా పచ్చకామెర్లు వ్యాధితో బాధపడుతూ అమలాపురంలో ఒక ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతూ , మెరుగైన చికిత్స నిమిత్తం చెన్నై సిఎంసి ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో శనివారం మూడవ తారీకున మరణించారు. ఆయన లేరు అన్న వార్త తెలిసేసరికి అమలాపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఖండవిల్లి రాజు అమలాపురంలో విద్యుత్ నగర్ లో విశ్వం వాయిస్ కార్యాలయం ముఖ్య కేంద్రంగా నడుపుతున్నారు. విశ్వం వాయిస్ అధినేత, ఎడిటర్ ఖండవెల్లి సునీల్ జాన్ కుమార్ సోదరులు రాజు మృతికి జిల్లాలో పలువురు సంతాపం తెలిపారు. అమలాపురంలో విద్యుత్ నగర్ లో రాజు నివాస గృహం వద్ద పలువురు రాజకీయ నాయకులతో పాటు జర్నలిస్టుల సంఘాల నాయకులు, విలేకరులు, ప్రజా ప్రతినిధులు సునీల్ జాన్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సునీల్ కుటుంబస్తులకు ధైర్యం చెప్పారు.

## గద్దర్ బడుగు బలహీన వర్గాలకు భరోసా



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మంగళవారం ఉదయం స్థానిక దేవిచౌక్ రత్నం ఆర్గనైజేషన్ వారి కార్యాలయంలో స్వర్గీయ గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు కోరుకొండ చిరంజీవి అధ్యక్షతన ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం చిరంజీవి మాట్లాడుతూ గద్దర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ఎన్నో ఉద్యమాలు చేసి వారిని మేల్కొల్పడం జరిగింది అని కొనియాడారు. రత్న ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ధారా యేసురత్నం మాట్లాడుతూ గద్దర్ అనే పదమే బడుగు బలహీన వర్గాలకు భరోసా, ఆయన గేయాల ద్వారా ఎన్నో ఉద్యమాలు చేస్తూ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లను పరిగెత్తించే విధంగా పోరాటాలు చేసిన మహానుభావుడు ఆయన మరణించే సమయానికి ఆయన శరీరంలో ప్రత్యర్థులు ఆయన మీద ప్రయోగించిన తూటా ఉండడమే ఒక నిదర్శనం ధైర్యసాలి గద్దర్ మన మధ్య లేకపోవడం బాధాకరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల దళిత నాయకులు తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, దళిత మహిళా నాయకురాలు మోత నాగలక్ష్మి , ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు వెంట్రపాటి వీర్రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి దొండపాటి కృష్ణాపర్, పలివెల రాజు, అనపర్తి సురేంద్ర పాల్గొన్నారు.

### దేశ సమగ్రతను చాటి చెప్పేలా
## కార్యక్రమాలు నిర్వహించాలి



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మంగళవారం అమలాపురం ప్రెస్ క్లబ్ లో భారతీయ జనతా పార్టీ అమలాపురం పార్లమెంట్ జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు యాళ్ళ వెంకట రామ మోహన్ రావు (దొరబాబు) అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సంఘటన మంత్రి మధుకర్ జీ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాజీ వేమ మానేపల్లి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు మాట్లాడుతూ ఈనెల 11,12,13 వ తారీకున హర్ ఘర్ తిరంగ్ యాత్ర . 12,13,14 న దేశ , రాష్ట్ర నాయకుల విగ్రహాలను శుభ్రపరచడం , పూలతో అలంకరించడం. 13, 14, 15 తేదీలలో హర్ గర్ తీరంగ్ , బూత్ లెవెల్ లో ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగుర వేసే కార్యక్రమం. 14 వ తారీఖున “విభజన విభీషక్ సంఘటన అభియాన్” దేశ విభజన సమయంలో రక్తం చిందించిన నాయకులను స్మరించుకుంటూ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న నాయకులను సన్మానించే కార్యక్రమాలు నిర్వహించడం చెయ్యాలని కాశీరాజు తెలియజేశారు. అయ్యాజీ వేమ మాట్లాడుతూ తిరంఘ యాత్ర లో ప్రతి మండలంలో కార్యకర్తలు 200 మోటర్ సైకిల్స్ కి జాతీయ జెండలు కట్టుకుని యాత్ర చెయ్యాలని, బి జె వై మ్ ఆధ్వర్యం లో జరిగే ఈ కార్యక్రమాలు అన్నిటిలోను పార్టీ కండువా లేకుండా యువకులు అత్యాధికాంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ళా దొరబాబు మాట్లాడుతూ, ప్రతీ మండలంలో వున్న పెట్రోల్ బంక్ యాజమానుల సహాయం తో ప్రతీ వాహనానికి జాతీయ జెండాను కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని , అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జరిగే జండా వందన కార్యక్రమాలలో బిజెపి నాయకులు కార్యకర్తలు విధిగా పాల్గొని దేశ సమగ్రతను చాటి చెప్పాలని, కేంద్ర రాష్ట్ర పార్టీలు సూచనల మేరకు కార్యకర్త లందరూ తమ వంతు బాధ్యతగా పార్టీ సూచించిన కార్యక్రమాలను దిగ్విజయం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి పొట్లూరి రామ్ మోహన్ రావు , పార్లమెంటు జిల్లా ఇన్చార్జి ఇళ్ళ సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కర్రి చిట్టిబాబు, సీనియర్ నాయకులు ఆర్ వి నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, ఆడబాలా సత్యనారాయణ, కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాల్లా పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు మోకా వెంక సుబ్బారావు, ఇళ్ళ .వెంకటేశ్వరరావు, గణిశెట్టి.వేంకటేశ్వర రావు, చీకరమెల్లి వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ సెల్ కన్వీనర్ ఆకుల విరబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, చెరుకూరి గోపాల కృష్ణ, కొనా సత్యనారాయణ, జి.రవి కుమార్, సిహెచ్ రాంబాబు, మహిళా మోర్చా రాష్ట్ర కన్వీనర్ ఆకుమర్తి బేబీ రాణి, మహిళా మోర్చా స్పెషల్ ఇన్వైటీ యనమదుల రాజ్యలక్ష్మి , రాష్ట్ర మహిళా నారీశక్తి కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి, ట్రెజరర్ గ్రంధి నానాజీ, అధికార ప్రతినిధి మాలే శ్రీనివాస్ , పార్టీ జిల్లా కార్యదర్శిలు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు విల్ల దొరబాబు, చిలకమర్రి కస్తూరి, కొండేటి ఈశ్వర్ గౌడ్, పునుగుపాటి శ్రీనివాస్. యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, ఉపాధ్యక్షులు ఏస్ శాంతి, అసెంబ్లీ కన్వీనర్ లు, కో - కన్వీనర్లు, మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి
## నా వంతు సహకారం అందిస్తా !



- ఉన్నతమైన ఘన చరిత్ర ఆర్ట్స్ కళాశాల సొంతం
- ఎంతో మంది విద్యార్థులను దేశ పౌరులుగా తీర్చిదిద్దింది ఈ ఆర్ట్స్ కళాశాల
- కళాశాల లైబ్రరీలో లక్ష పైబడి ఉన్న పుస్తకాల్లో 40 వేల వరకు డిజిటలైజేషన్ ప్రక్రియ జరిగింది
- నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి దేశ పౌరులుగా తీర్చిదిద్దిన ఆర్ట్స్ కళాశాలను సందర్శించటం ఎంత సంతోషంగా ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలోని అన్ని బ్లాక్ లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు కళాశాల లైబ్రరీలో సాంకేతిక విభాగాలతో పాటు 1600 శతాబ్దము నుంచి నేటి వరకు గత చరిత్ర వైభవాన్ని తెలుసుకునే విధంగా బుక్స్ ను అందు బాటులో ఉంచి సంరక్షించటం ప్రశంసనీయమని అన్నారు. విద్యాసంపదను భవిష్యత్ తరాలకు అందించాలనే దృక్పథంతో ఇక్కడ చదువుతున్న విద్యార్థులతోనే డిజిటలైజేషన్ పద్ధతిని అనుసరించటం జరుగుతుందన్నారు. లక్ష పైన ఉన్న వివిధ రంగాలకు సంబంధించిన పుస్తకాల్లో ఇప్పటివరకు 40 వేలకు పైగా డిజిటలైజేషన్ పూర్తయినట్లు కళాశాల అధ్యాపకులు వెల్లడిస్తున్నాయన్నారు. కళాశాలలో విద్యార్థులకు బిజినెస్ అండ్ ఎకౌంటింగ్ సిస్టం ఎలా చేయాలనే విధంగా థిరీ పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ ను కూడా విద్యార్థులకు అందించటం గమనించడం జరిగిందన్నారు. 7000 మంది విద్యార్థులు ఉన్న ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో బోధన పద్ధతులు చెప్పే విధంగా ఇక్కడ ఫ్యాకల్టీ ఉండటం విద్యార్థులు అదృష్టమని ఆయన పేర్కొన్నారు. కళాశాల భవిష్యత్తు పట్ల పూర్వపు విద్యార్థులు, ప్రిన్సిపల్ అధ్యాపకులు మరో వెయ్యి సంవత్సరాలు వైభవోపేతముగా ఆర్ట్స్ కళాశాల నడిచే విధంగా గుర్తింపును తెస్తున్నారని పేర్కొన్నారు. కానీ గత ప్రభుత్వం ఇక్కడున్న గ్రౌండ్లో స్టేడియం నిర్మాణం తలపెట్టే ఆలోచన చేయటం సరైనది కాదు అన్నారు. ప్రస్తుతం కళాశాల అభివృద్ధికి మరో 40 అదనపు తరగతి గదులు దాతల సహకారంతో నిర్మించడం జరుగుతుందన్నారు. ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి అంతర్గత రహదారులు, నిధులు మంజూరు డిజిటలైజేషన్, డ్రైనేజీ వ్యవస్థ వంటి పలు సమస్యలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. కళాశాల నుండి జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించే విధంగా ఫుట్ బాల్, ఇతర క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఎంతోమంది విద్యార్థులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహానికి గత ప్రభుత్వం అందించకపోగా గ్రౌండ్లో ఉన్న క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో విద్యా రంగానికి సంబంధించి ఒకవైపు విద్య తో పాటు మరోవైపు క్రీడా రంగంలో విద్యార్థులు రాణించే విధంగా ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. భారతదేశంలోనే విశిష్ట కలిగి కళాశాల రాజమహేంద్రవరంలో ఉండటం మనందరికీ గర్వకారణమన్నారు. రుడాతో పాటు పలు సంస్థల సహకారం ఎంతో అవసరమని ఆ దిశగా ఆర్ట్స్ కళాశాల దినదిన అభివృద్ధి చెందే విధంగా తమ వంతు సహకారం అందించడం జరుగుతుందని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. ఇప్పటికే నగరంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కొరకు కేలో ఇండియా తో మ్యాచింగ్ సహకారం తీసుకునే విధంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆర్ట్స్ కళాశాలో కూడా స్పోర్ట్స్ కొరకు కేలో ఇండియా ముందుకు వచ్చే విధంగా చర్యలు తీసుకునే విధంగా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులుగా నా వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. స్థానిక నాయకులు, అధ్యాపకులు ఆయన వెంట ఉన్నారు.



### మాసా రామ్ జోగ్ ఆధ్వర్యంలో జక్కంపూడి
## జయంతి వేడుకల్లో ఘన నివాళి

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక 49వ డివిజన్ సుబ్బారావునగర్ లో వైఎస్ఆర్సిపి 49వ వార్డు ఇంచార్జ్ మాసా రామ్ జోగ్ ఆధ్వర్యంలో జనయోధుడు, మాజీ మంత్రి దివంగత నేత జక్కంపూడి రామ్మోహన్ రావు 71వ జయంతి వేడుక ఘనంగా జరిగింది. ముందుగా జక్కంపూడి రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. రామ్ జోగ్ మాట్లాడుతూ జక్కంపూడి క్వారీ ఏరియా ప్రజల గుండెల్లో పదిలమైన గుర్తులు ఏర్పరచుకున్నారని, ఈ ఏరియా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, పార్టీ పటిష్టత కోసం ,నమ్ముకున్న జనం కోసం, జీవితాన్ని ధారబోశారని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ ఆసపు చిన్న సత్యనారాయణ, గువ్వల కొండయ్య, పితాని వెంకటేశ్వరరావు, సాధనాల ఇస్సాకు, సోమాబత్తుల శ్యాంకుమార్, ఆత్మకూరు సోమరాజు, చెక్కా సుజాత, వారా కృష్ణ,ఆసపు త్రిమూర్తులు, గుడాల శ్యాంసుందర్, సత్తిబాబు, కోనరాజు, తోటకూర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఏ.డీ.ఈ ని కలిసిన
## పెనుముచ్చి సురేష్ బృందం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల రాజమహేంద్రవరం టౌన్1 ఏ డి ఈ గా బదిలీ అయిన ఓలేటి చిన మాల్యాద్రి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వారికి ఎంతగానో ఇష్టదైవం అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిమను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏం అర్ పీ ఎస్ కోస్తా జిల్లాల ఇంఛార్జి ముమ్మిడివరపు చిన సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ తూర్పు గోదావరి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు పెనుముచ్చి సురేష్,జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యార్లగడ్డ సునీల్, ఆనంతారపు ఏసురాజు,బూర మారష్, బాధంపూడి చిట్టిరాజు, అనంతారపు గాంధీ,బూర వెంకన్న,చింతపర్తి వికాస్, తవిటికి వెంకట్,రాపాక సిద్దు,చందు తదితరులు పాల్గొన్నారు.

### ప్రియదర్శిని చెవిటి,మూగ ఆశ్రమంలో
## జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో అన్న సమర్పణ

**జక్కంపూడి 71వ జయంతి సందర్భంగా పలు విస్తృత సేవలు**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి,పోరాట యోధుడు, మహానాయకుడు జక్కంపూడి రామ్మోహనరావు 71వ జయంతిని పురస్కరించుకుని ఆయన తనయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, కుటుంబ సభ్యులు, మిత్ర బృందం ఆధ్వర్యంలో నగరంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కాలనీలో ఉన్న ప్రియదర్శిని చెవిటి, మూగ విద్యార్థుల ఆశ్రమంలో జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, జక్కంపూడి గణేష్తో పాటు రామ్మోహనరావు కుమార్తె సింధు సహస్ర, కుటుంబ సభ్యులు జక్కంపూడి ప్రకాష్, సూర్య ప్రభావతి, కొమ్ముల సాయి, కొమ్ముల సూర్య తదితరులు విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించారు. ముందుకు దివంగత వైఎస్ఆర్, జక్కంపూడి చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతనరం కేక్ కట్ చేసారు. ఆకుల వీర్రాజు మాట్లాడుతూ ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పనిచేసి తూర్పు గోదావరి జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషిచేసారన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని నివాళులర్పించారు. తనను సోదరుడిగా ఆత్మీయంగా చూసేవారని గుర్తు చేసుకున్నారు. ఆయన తనయుడు జక్కంపూడి రాజా, గణేష్లు రామ్మోహనరావు జయంతి సందర్భంగా రక్తదానం, అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గణేష్ మాట్లాడుతూ తాము జక్కంపూడి రామ్మోహనరావు అడుగు జాడల్లో నడుస్తూ ఆయన వర్ధంతి, జయంతి కార్యక్రమాలు ప్రతీ ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అయితే ఈ ఏడాది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోవడంతో కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితమయ్యామని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మళ్లీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి తీసుకుని రావడానికి అహర్నిశలు శ్రమిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి, ఆకుల శ్యామ్, మనోజ్, కె అర్ జే రాజేష్, సీ టి ఆర్ ఐ భాచి,తాడేపల్లి విజయకుమార్,జక్కంపూడి గణేష్ మిత్రబృందం పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ట్రీస్ ఔట్ సైడ్ ఆఫ్ ఫారెస్ట్ పథకంలో 8వేల మొక్కలు

**రైతులకు అందించిన జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటి**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాబర్ ఇండియా ప్రై.లి వారి జీవంతీ వెల్ఫేర్ చారిటబుల్ సంస్థ ఆర్థిక సహకారంతో జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటి వారు “ట్రీస్ ఔట్ సైడ్ ఆఫ్ ఫారెస్ట్” పథకంలో బాగంగా తూర్పు గోదావరి జిల్లాలో సుమారు ఎనిమిది వేల మొక్కలను రైతులకు అందించారు. మారేడు, నేరేడు , ఉసిరి, గుమ్మడి లేకు, ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలు ఇందులో ఉన్నాయి. ఈ కార్యక్రమం ద్వారా అడవి వెలుపల వున్న చెట్లు అడవి వనరులపై ఒత్తిడి తొలగించి, వ్యవసాయ భూములు కాపాడుతాయని, పర్యావరణంపై హనికరమైన ప్రభావం తగ్గించి, ఆహార సరఫరా పెంచి ఆదాయాన్ని అందిస్తాయని ప్రెసిడెంట్ ఎమ్మస్సార్ కిశోర్, డాబర్ ఇండియా ఫీల్ట్ ఎగ్జిక్యూటివ్ ఎస్. అప్పలరాజు అన్నారు. జిల్లాలో 15వేల మొక్కలు రైతులకు అందించి వారితో నాటించాలని లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. అందులో బాగంగా మంగళవారం తొలివిడతగా ఎనిమిది వేల మొక్కలను అందించామన్నారు. చెట్లు పెంచడం వలన వ్యవసాయ ఉత్పాదకతను పెంచవచ్చునని, పర్యావరణాన్ని రక్షించవచ్చుని అన్నారు. ఈకార్యక్రమంలో టోఫీ జిల్లా అదికారులు, జనకల్యాణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సరీలను పర్యాటకంగా మార్చేందుకు విమానాశ్రయంలో చర్యలు.



కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్: జిల్లాలో కడియం నర్సరీలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మధురపూడి విమానాశ్రయంలో తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం మధురపూడి విమానాశ్రయాన్ని ప్రశాంతి సందర్శించి క్షేత్రస్థాయిలో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కడియం నర్సరీలకు అదనపు ఆకర్షణ, ఆదాయ కేంద్రంగా మలిచేందుకు నర్సరీల సోయగాలు, పచ్చదనం పరిఢవించే విధంగా విమానాశ్రయంలో వివిధ ఫల, పుష్పాల స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు సాధ్యసాధ్యులపై సంబంధిత అధికారులతో చర్చించారు. 2027 సంవత్సరంలో జరగనున్న "గోదావరి పుష్కరాలు" పురస్కరించుకొని పర్యాటక, సాంస్కృతిక,ఆధ్యాత్మిక కేంద్రాల ఏర్పాటుతో పాటు విమానాశ్రయంలో కడియం నర్సరీల సోయగాలు పర్యాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలవాలన్నారు. పుష్కరాల సందర్భనార్థం విచ్చేసే ప్రముఖుల రూట్ మ్యాప్ లను అధికారంతో కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డిఓ కేవిఎల్ శివజ్యోతి, ఎయిర్పోర్ట్ అధికారి ఎస్ జ్ఞానేశ్వరరావు, ఏపీఎంఐపీ అధికారి ఏ దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

### డా. చప్పిడి వెంకటేశ్వరరావు
## సేవలు ఆదర్శప్రాయం: ఎమ్మెల్యే పంతం



కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :ప్రజలకు వైద్య సేవలు అందించడంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ వైద్యులు, తెదేపా నాయకుడు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు సేవలు అమోఘమని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) తెలిపారు. మంగళవారం స్థానిక చల్లా కళ్యాణమండపంలో నిర్వహించిన డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు జన్మదినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే నానాజి ముఖ్య అధితిగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైద్యునిగా తన వృత్తిని ప్రారంభించిన డాక్టర్ వెంకటేశ్వర రావు సుమారు పది రకాల స్వచ్ఛంద సంస్థలకు ప్రాధాన్యత వహిస్తూ విస్తృత సేవలు అందించడం గర్వకారణం అని అలాగే ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఆయన ముందు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత కానూరు బదరీనాథ్ రచించిన భారత స్వాతంత్ర్య సమర చరిత్రలోని కొన్ని చారిత్రక అనుక్రమములు అనే పుస్తకాన్ని ఎమ్మెల్యే నానాజీ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నానాజీని మరో విశిష్ట అతిధిగా హాజరైన మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావుని ఘనంగా సత్కరించారు. సహృదయ సాహితి అధ్యక్షులు డా. వేధుల శ్రీరామశర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెదేపా కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు, తెదేపా కరప మండల అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, గ్రంధి బాబ్జీ, అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వనుం శ్రీనివాస రావు, గోపాల్ ఆర్ సూరాబత్తుల, కొవ్వూరి మునిరెడ్డి, చల్ల శ్రీనివాస నిరంజన్, డా. చంద్రప్రసాద్, డా. రంకిరెడ్డి రామమోహనరావు, పోపూరి దక్షిణామూర్తి, కాకిలేటి రాజేంద్ర, యర్రమిల్లి విజయలక్ష్మి, మెగా లెజెండ్స్ గ్రూప్ సెక్రటరీ మంజులా, కాకినాడ ప్రెసిడెంట్ లలిత, జనసేన నాయకురాలు అనసూరి రాజకుమారి అధిక సంఖ్యలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

## నిందారోపణ చేసేటప్పుడు ఆలోచించి ఆరోపణలు చేయండి

### మాజీ ఎంపీటీసీ గెద్దాడ త్రిమూర్తులు

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ గెద్దాడ త్రిమూర్తులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో గెద్దాడ త్రిమూర్తులు మాట్లాడుతూ నాపై రఘుదేవపురం మాజీ ఉపసర్పంచ్ కాండ్రు శ్రీనివాసరావు నేను ఆస్తులను సంపాదించుకున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. నేను నాలుగు ఇళ్ళను సంపాదించానని, నాలుగు స్థలాలు కొన్నానని, రెండు ఎకరాల భూమిని కొన్నానని మీరు నా మీద ఆరోపణలు చేశారు .నేను నాలుగు ఇళ్ళు కొన్నానని స్థలాలు కొన్నానని, భూమిని కొన్నానని మీరు నిరూపిస్తే సగభాగం మీరు తీసుకుని సగం నాకు ఇవ్వండి. అప్పులు కూడా ఉన్నాయి .అవి కూడా సగభాగం చేసుకుందాం. మీరు మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడండి. మీరు మాట్లాడుతూ పదవిలోకి వచ్చాక మూడు ఎకరాలు భూమిని అమ్ముకున్నానని చెబుతున్నారు. అమ్మిన దానిని చెప్పారు కానీ కొన్నది కూడా ప్రజలకు చెప్పండి. ఎదుటివారి మీద బురదజల్లే మాటలు మాట్లాడకండి. మీరు తప్పు చేయనట్లు మిగిలిన వారు తప్పు చేసినట్టు, అవినీతిపరులుగా ఉన్నట్టు చెబుతున్నారు. గత 2013 -2018 సంవత్సరంలో మీరు ఉపసర్పంచిగా ఉన్నప్పుడు లేఅవుట్లు వేసి లక్షలాది రూపాయలు తీసుకున్నారు. అది వాస్తవమో కాదో మీ మనస్సాక్షికి తెలుసు. మీరు కిడ్నీ సమస్యతో బాధపడుతున్నప్పుడు హాస్పటల్లో ఉంటే అక్రమ ఇసుక వ్యాపారులు 50 వేలు మీకు ఇచ్చారు. అది నిజమా? కాదా? అన్నది మీ మనస్సాక్షికి తెలుసు. గురువింద కబుర్లు చెప్పకండి. నేను నీతిపరున్ని ప్రపంచంలో ఉన్న వారందరూ అవినీతిపరులని చెప్పొద్దు. ఎదుటి వారిపై నిందలు వేసే ముందు మీ తప్పులు మీరు తెలుసుకోండి. పంచాయితీ దగ్గరికి వచ్చి ఎవరో ఒకరిపై బురద చల్లడం కాదు, మీరు ఎలా సంపాదించారో నేనెలా సంపాదించానో ఎంక్వైరీ పెట్టండి. సక్రమంగా సంపాదించానో అక్రమంగా సంపాదించానో తెలుస్తుంది. దానికి మీరు సిద్ధమైతే చెప్పండి. ప్రెస్ మీట్ పెట్టి నన్ను మానసికంగా హింసించడం, ఇబ్బంది పెట్టడం ఇలా చేస్తే మా జోలికి రారని, మనమే పరిపాలిద్దామని అనుకుంటున్నారేమో, ఒకటి గుర్తుపెట్టుకోండి, మీరు చేసే ప్రతి పని నాకు తెలుసు. మీరు ఎక్కడెక్కడికి ఫోన్లు చేస్తున్నారో మమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి ఎలా ప్రయత్నిస్తున్నారో మాకు తెలుసు. మా మౌనాన్ని పరీక్షించవద్దు. మనందరం అన్నదమ్ములవలే కలిసున్నామన్న భావనతోనే ఉన్నాము. అందుకే ఇప్పటివరకు మౌనంగా భరించాను. రెండు రోజులకొకసారి ప్రెస్ మీట్ పెట్టి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు.మాకు కొన్ని హక్కులు ఉన్నాయి. నేను కూడా మీలాగా ఆలోచిస్తే మా హక్కులను వినియోగించుకుని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు.

# రాఖీ అవెన్యూస్ పూర్తిగా మోసం చేసింది

### చంద్రిక అవంతిక ఫేజ్-2 బాధితుల ఆవేదన
### తెచ్చిన డబ్బులకు వడ్డీ కట్టలేని పరిస్థితి
### మాకు ప్రభుత్వం
### న్యాయం చేయాలని డిమాండ్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజానగరం మండలం చక్రద్వారబంధం గ్రామంలో రాఖీ అవెన్యూస్ సంస్థ చంద్రిక అవంతిక ఫేజ్-2 పేరుతో తమ వద్ద డబ్బులు కట్టించుకుని నిలువునా మోసం చేసిందని బాధితులు లబోదిబో మంటున్నారు. రాఖీ అవెన్యూస్ పేరుతో మొదటి వెంచర్ విజయవంతంగా చేయడంతో తాము రెండో వెంచర్లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సుమారు 15 కోట్ల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని, ఇప్పటికీ నాలుగో సంవత్సరం వచ్చినా కనీసం పనులు పూర్తి చేయకుండా సంస్థ నిర్వాహకుడు వేణు రామయ్య తమను మోసం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు ది రాజమండ్రి ప్రెస్క్లబ్లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో సంస్థలో పెట్టుబడి పెట్టిన బాధితులు మాట్లాడారు. ధవళేశ్వరానికి చెందిన మెండా మృత్యుంజయరావు, చెన్నైకి చెందిన శ్రావణి, భీమవరానికి చెందిన నటరాజ్, మోహన్రావు తదితరులు మాట్లాడుతూ మూడేళ్ల కాలంలో చంద్రిక అవంతిక ఫేజ్%-%2లో అపార్ట్మెంట్లు పూర్తి చేసి ఇస్తామని చెప్పారని, ఇప్పుడు నాలుగో ఏడాది కూడా పూర్తవుతోందని అయినా నిర్మాణాలు చాలా వరకు ప్రారంభమే కాలేదన్నారు. రాజమహేంద్రవరం ఎవి అప్పారావు రోడ్లో ఉన్న రాఖీ అవెన్యూస్ కార్యాలయానికి వెళ్లినా తమకు సరైన విధంగా సమాధానం చెప్పడం లేదన్నారు. సంస్థ యజమాని వేణు రామయ్య ఎక్కడ ఉన్నారో తెలియడం లేదని, స్పందనలో ఫిర్యాదు చేసామని దాన్ని రాజానగరం పోలీస్ స్టేషన్కు పంపారని, పోలీసులు అతడి ఆచూకీ లేదని ఆ కేసును పక్కన పడేసారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విధంగా సుమారు 35 మంది బాధులు 95 లక్షల నుంచి 10 లక్షల రూపాయలు తక్కువ కాకుండా తమ కుటుంబ సభ్యుల పేరుతో ఫ్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నామని, తాము కట్టిన డబ్బులకు సంబంధించి సంస్థ ఇచ్చిన అన్ని రసీదులు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. తమ ద్వారా డబ్బులు కట్టించుకున్న దళారులు ఇదిగో పూర్తి చేస్తాం.. అదిగో పూర్తి చేస్తాం అంటూ ప్రలోభాలకు గురిచేస్తున్నారన్నారు. అందమైన బ్రోచర్లు, ప్రముఖ యాంకర్తో విస్తృతంగా రెండో ఫేజ్కు ప్రచారం చేస్తే అంతా నిజమని తాము డబ్బులు కట్టి ఇప్పుడు పూర్తి మోసపోయామన్నారు. అయితే ఈ విధంగా డబ్బులు కట్టిన వారు సుమారు 130 మంది వరకు ఉన్నట్టు సమాచారం ఉందన్నారు. తమ వద్ద వసూలు చేసిన డబ్బుతో హైదరాబాద్లో పెట్టుబడులు పెట్టి ఫామ్ ల్యాండ్స్ వ్యాపారం చేస్తున్నట్టుగా తెలుస్తోందన్నారు. రిటైరైన తరువాత కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడుపుతామనే ఉద్దేశ్యంతో చక్రద్వార బంధంలో ఫ్లాట్లు కొనుగోలు చేసామని తెలిపారు. కొంత మంది ఫ్లాట్లకు పూర్తిగా డబ్బులు చెల్లించేసారని, మరి కొంత మంది బ్యాంకుల ద్వారా రుణం తీసుకుని మూడేళ్ల నుంచి ఇఎంఐలు కడుతున్నారని వివరించారు. మేము చెల్లించిన డబ్బును తక్షణం మాకు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేసారు.

## బేతెస్థ ప్రార్ధన మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమం

### ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , బత్తుల వెంకటలక్ష్మ



సీతానగరం విశ్వం వాయిస్న్యూస్: తూర్పుగోదావరి జిల్లా రాజ మహేంద్రవరం రూరల్ కాతేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన బేతెస్థ ప్రార్ధన మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమం అతిరధ మహారథుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ , బత్తుల వెంకటలక్ష్మి చర్చికి ఫ్యాన్స్ బహుకరించారు. అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ,బత్తుల వెంకటలక్ష్మి ఇద్దరిని చర్చి నిర్వాహకులు రెవ డా. యన్.వి.రావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బత్తుల ని సత్కరించిన ఏం అర్ పీ ఎస్ జిల్లా నాయకులు



### - సుప్రీంకోర్టు తీర్పు చారిత్రక నిర్ణయం

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :మాదిగల 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో భాగంగా ఎస్సీలో 59 కులాల సమగ్రాభివృద్ధికే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిందని,ఈ విజయం చారిత్రాత్మకమైనదని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చారిత్రాత్మక తీర్పు వెలువడిన అనంతరం ఏం అర్ పీ ఎస్ ఉత్తరాది కోస్తాల జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర కార్యదర్శి ముమ్మిడివరం చిన్న సుబ్బారావు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి డాన్ సూరి మాదిగ, మరియు రాజానగరం నాయకులు, సభ్యులు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ని వారి కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఎ కూటమి నాయకులు,ఏం అర్ పీ ఎస్ నాయకులు కొత్తపల్లి గాంధీ, కోడమంచిలి వెంకట్రావు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## వరదల్లో పంటల కన్నా- ప్రాణాలు మిన్న- బత్తుల.

### -గుమ్మల్లదొడ్డి కోనేటి వారి చెరువు గండికి యత్నం.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: వరదల సమయంలో పంటల కన్నా మనుషులు పశువుల ప్రాణాలు మిన్నని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. మంగళవారం గుమ్మళ్ళదొడ్డి కోనేటివారి చెరువుకి నరసాపురం రైతులు జెసిపితో గండికి యత్నించగా పశ్చిమ గోనగూడెంకి చెందిన రైతులు అడ్డుకోవడంతో రెండు గ్రామాల రైతుల మధ్య కొద్దిగా ఉధృక్తి వాతావరణం నెలకుంది. అనంతరం కోరుకొండ ఎస్సై ఆనంద్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకోవడంతో పరిస్థితి చక్కబడి, రైతుల పంచాయితీ శాసనసభ్యులు బత్తుల రామకృష్ణ దృష్టికి వెళ్ళింది. బలరామకృష్ణ ఇరు గ్రామాల రైతులను గోనగూడెం పంచాయతీ వద్దకు రప్పించి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల సమయంలో పంటల కన్నా ప్రజలు పశువుల ప్రాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నరసాపురం రైతులు గోనగూడెం రైతులకు తెలియజేయకుండా గండి కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. పంటలు నష్టపోతే మరో ఏడాది పండించుకోవచ్చని, నీరు ఊరు మీదపడి ప్రాణాలు పోతే తేగలమా? అని రైతులను మందలించారు. గండికి యత్నించినచోట తిరిగి పూడ్చలని ఆదేశించారు. ఈ సందర్భంగా గోనగూడెం రైతులు మాట్లాడుతూ గుమ్మలదొడ్డి కోనేటివారి చెరువు క్రింద గుమ్మలదొడ్డి గోనగూడం రైతులకు సంబంధించి సుమారు 800 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉందన్నారు. ఎన్నో దశాబ్దాల నుండి ఇరు గ్రామాల రైతుల మధ్య సోదర భావం ఉందని, ప్రస్తుతం వరదల సమయంలో గుమ్మల్లదొడ్డి రైతులు వరద నీరు తమ పంట పొలాల మీదకు రాకుండా ఆయకట్టు తూములు మూసివేసి తమ పొలాల మీదకు నీరు వదిలేయడం ఎంతవరకు ధర్మమని ప్రశ్నించారు? నీటి ఎద్దటి సమయంలో పోషిస్తున్న ధర్మం ఇప్పుడు వర్తించదా అన్నారు. గుమ్మలదొడ్డి రైతులు తమ రైతులతో చర్చించకుండా ఏక పక్షంగా నరసాపురం రైతులను గండికోట కొట్టమని చెప్పడంపై గోనగూడెం రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం మీద శాసనసభ్యులు బత్తుల రెండు గ్రామాల రైతుల మధ్య సమస్యను పరిష్కరించి సామరస్య వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోనగూడెం, నరసాపురం రైతులు, కోరుకొండ రైతులు, అడపా శ్రీనివాస్, ఎస్సై ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు స్మశానవాటిక అభివృద్ధికి దృష్టి పెట్టాలి.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని పశ్చిమ గోనగూడెం గ్రామంలో వర్షాకాలంలో స్మశాన వాటికకి వెళ్లడానికి వంతెన ఖననం చేయడానికి షెడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే ఏ కులస్తులు మరణించిన మృతదేహాన్ని స్మశాన వాటికకు తీసుకెళ్లడానికి పేకల్లోతు నీళ్లలోంచి ఏ విధంగా వెళ్లాలో అవగతం కావడం లేదని ఆవేదన చెందుతున్నారు. మృతదేహాన్ని ఖననం చేయడానికి కూడా సరైన వసతి లేక ఖననం చేస్తున్న తీరు వర్ణాతితం అంటున్నారు. కోరుకొండ మండలం నడిబొడ్డున, జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ గ్రామానికి స్మశాన వాటికకు సౌకర్యాలు లేవంటే గ్రామస్తుల శాపమా- ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమా? లేక అధికారుల అలసత్వమా? అర్థం కావట్లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కోరుకొండ గ్రామానికి చెందిన సుమారు నాలుగు వందల ఎకరాల రైతులు తమ పొలంలోకి వెళ్లడంతో పాటు సంబంధిత ఎరువులు, పండిన పంటను తీసుకువెళ్లడానికి సరైన మార్గం లేదని గత ప్రజా ప్రతినిధులకు తమ గోడు వినిపించుకున్న ఫలితం లేకపోయిందని కోరుకొండ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా "రైతుల గోడెరిగిన" శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ స్మశాన వాటికకు వంతెన, దహన సంస్కారాలకు షెడ్డు నిర్మాణానికి దృష్టి పెట్టాలని గోనగూడెం గ్రామస్తులు కోరుకొండ రైతుల వేడుకుంటున్నారు.

## ప్రజా సంస్థల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు ఎమ్మెల్యే బత్తులహెచ్చరిక



సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సత్వర సేవలు అందించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మంగళవారం సీతానగరం మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకమైన సేవలందించాలని సూచించారు. ప్రజలే దేవుళ్ళని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండలంలో ఉన్న పలు శాఖల అధికారులతో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చర్చించారు. ముఖ్యంగా త్రాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీల వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల గురించి సమీక్షించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం గానీ జాప్యం గాని లేకుండా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు మార్గదర్శకాలను అధికారులకు సూచించారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, నాటు సారా వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత ఎక్సయిజ్ డిపార్ట్మెంట్ వారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ చళ్ళమళ్ళ వెంకటలక్ష్మి, ఎంపీపీ గుర్రాల జ్యోష్న , ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్, ఎంఇవో స్వామి నాయక్ , సర్పంచ్ లు, సెక్రటరీ లు, విఆర్వోలు, మండల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న కొండేపూడి పీహెచ్సీలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చినకొండేపూడి పీహెచ్సీలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం జరిగింది. రాష్ట్రములోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని ప్రతి గ్రామంలోనూ ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాములు ఏర్పాటు చేస్తూ లేవలేని పరిస్థితుల్లో ఉన్నటువంటి రోగులకు ఇంటి దగ్గరే ఇంటి దగ్గరకే వైద్యం అందేటట్లు ప్రభుత్వం సంకల్పించిందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని డాక్టర్ల సలహా మేరకు నడుచుకుంటూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు తెలిపారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందుల వారికి అందజేశారు. వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు, ఎంఎల్ హెచ్పి సౌజన్య, ఏఎన్ఎం కృష్ణవేణి ఆశాలు సీతమ్మ ,ఆశాజ్యోతి, వెంకటలక్ష్మి ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న నాయకుడు జక్కంపూడి

**-జననేతకు ఘన నివాళులు..- జక్కంపూడి ఓ పొలిటికల్ బ్రాండ్....**
**- ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న నాయకుడు...- తండ్రి ఆశయ సాధన కోసం పని చేస్తాం.. జక్కంపూడి బ్రదర్స్- పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రముఖులు...**
**- అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం... జిల్లాలో వాడవాడలా దివంగత నేత జక్కంపూడి రామ్మోహన రావు 71 వ జన్మదిన వేడుకలు**




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:దివంగత నేత,రాష్ట్ర మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన రావు ఆశయాల సాధనకు తన కుటుంబం అంతా కృషి చేస్తుందని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు.రాజమహేంద్రవరం స్థానిక కంబాల చెరువు దగ్గర కోడి కోట ఆధ్వర్యంలో స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన రావు 71 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్చార్జి గూడూరు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు,హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీమతి షర్మిల రెడ్డి,యువ నాయకులు జక్కంపూడి గణేష్, రాజమహేంద్రవరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ తన తండ్రి రాజకీయ ప్రస్థానం అంతా దివంగత నేత వై.ఎస్ రాజశేఖర రెడ్డితోనే కొనసాగడం జరిగిందన్నారు.తన తండ్రి జక్కంపూడి రామ్మోహన్ రావు ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయాలలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి,రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ఎదగడం జరిగిందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో ఏ చిన్న ఉద్యమనికిగానికి పోరాటానికి గాని పిలుపునిచ్చిన ఆ కార్యక్రమానికి తన భుజస్కందాల మీద వేసుకొని జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించే వారన్నారు.జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతంలోనైనా ప్రజలకు గాని కార్యకర్తలు గాని కష్టం వచ్చిన వెంటనే అక్కడికి వెళ్లి ఆ సమస్యను పరిష్కరించే వారన్నారు.నాన్న స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాలలోకి రావడం జరిగిందని దివంగత నేత జక్కంపూడి రామ్మోహన్ రావు ని ఆదర్శంగా తీర్చుకుని మా కుటుంబ సభ్యులంతా ఆయన చూపిన బాటలోనే నడుస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు..ఆనాడు నాన్నతో పనిచేసిన సహచరులను గౌరవిస్తూ వారందరితో సమైక్యంగా ఉండి ముందుకు వెళ్తామన్నారుఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంటు ఇంచార్జ్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాలలో జక్కంపూడి ఎందరికో స్ఫూర్తి అని,పేదల సమస్యలను పరిష్కరించడంలో ఆయన ముందు ఉండే వారన్నారు. జక్కంపూడి తనకు అత్యంత సన్నిహితులని ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా జక్కంపూడి రామ్మోహన్ రావు ఉన్నప్పుడు నేను సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా పనిచేశానని ఆయన మంత్రి హయంలో 10 ఏళ్ళు ఎమ్మెల్యేగా పని చేశారని ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు..నాయకుడు అంటే దివంగత నేత జక్కంపూడి రామ్మోహన్ రావుగా ఉండాలని కార్యకర్తలకు అన్యాయం జరిగితే తన కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా స్పందించి అర్ధరాత్రి అయిన సమస్యలను పరిష్కరించి వచ్చేవారన్నారు..ప్రజా జీవితంలో ఎంతో మంది నాయకులు ఉన్న స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్రావు లాంటి కొంతమంది నాయకులు మాత్రమే ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించు కుంటారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.ఈ సందర్భంగా హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ నేటి రాజకీయ నాయకులకు జక్కంపూడి రామ్మోహన్రావు స్ఫూర్తి ప్రదాత అని,కార్యకర్త లకు అండగా ఉంటూ, నేనున్నానంటూ భరోసా కల్పించడమే గాక వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే వారన్నారు.ఆ మహోనీయుడు వారసులుగా నేడు జక్కంపూడి రాజా,జక్కంపూడి గణేష్ తండ్రి ఆశయాల సాధన కోసం పనిచేస్తున్నారన్నారఈ సందర్భంగా జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ జిల్లాలో ఒక తిరుగులేని శక్తిగా నాన్నగారు ఎదిగారని,ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.కార్మిక నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసి కార్మికుల పక్షాన నిలబడ్డారన్నారు.నాన్నగారు కార్యకర్తలే తన బలంగా భావించి ఏ సమయంలో నైనా కార్మికుల కష్టాలలో పాలుపంచుకునే వారన్నారు..ఈ సందర్భంగా మాజీ సిటీ అధ్యక్షులు నందేపు శ్రీనివాస్ మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహన్ రావు ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలు స్థిర స్థాయిగా ప్రజా హృదయాలలో నిలిచిపోయాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల వీర్రాజు,అడపా అనిల్,మానే దొర బాబు,బొంత శ్రీహరి,ప్రసాదుల హరి,కేబుల్ శ్రీను,ఇసుక పల్లి శ్రీనివాస్,కుక్కా తాతబ్బాయి,అరవ సురేష్,కస్సే రాజేష్, కాటం రజనీకాంత్, గుత్తుల మురళీధర్,నాయకులు తగరం సోంబాబు,కనకాల రాజు,నరవ గోపాలకృష్ణ,డాక్టర్ లంక సత్యనారాయణ, నీలి ఆనంద్,వినయ్,వై కే ఎల్,రెడ్డి, అన్నపూర్ణ రాజు,దుంగా సురేష్, సంసాని చంటిబాబు,ఆటో డ్రైవర్లు,వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు,అభిమానులు, విద్యార్థులు పాల్గొని ఘన నివాళి అర్పించారు.





# ఆంధ్రప్రదేశ్ లో 380 మందికి చంద్రన్న బీమా హుళక్కి !

**ప్రమాద మృత డ్రైవర్లకు అక్కరకురాని పరిహారం**
**డ్రైవింగ్ లైసెన్సులు లేకపోవడమే అసలు కారణం**
**డ్రైవింగ్ లైసెన్సుల నిబంధన సడలించాలి**
**బాధిత కుటుంబాల లబ్దిదారుల వేడుకోలు**




శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :2024 సార్వత్రిక ఎన్నికల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం స్థానే ఎన్.డి.ఏ. ఆధ్వర్యంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వ పథకాలను రద్దు చేస్తుందేమోనని పాక్షిక ప్రజానీకం భయపడింది. పూర్వపు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన తండ్రి పేరు మీద అమలు జరిపిన వైఎస్సార్ బీమా పథకానికి చంద్రగ్రహణం పడుతుంది ఏమోనని లబ్ధిదారులు ఆందోళన చెందారు. ఐతే వైఎస్సార్ పేరును మార్చి ఒకప్పటి చంద్రబాబు పాలనలో అమలు జరిగిన చంద్రన్న బీమా పేరుతోనే ఆ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం యధావిధిగా కొనసాగించడం రాష్ట్ర ప్రజలకు కొంత ఊరట ఇచ్చింది. చంద్రన్న బీమా పథకం ద్వారా పేద, అసంఘటిత కార్మికుల కుటుంబాలకు భద్రత కల్పిస్తోంది. ఈ పథకం కింద మరణం, శాశ్వత వైకల్యంతో బాధపడుతుంటే బీమా మొత్తాన్ని లబ్ధిదారుడి కుటుంబానికి అందిస్తారు. అయితే ఈ పథకంలో నిబంధనలు మార్పులు చేర్పులు జరుగు తాయని అంటున్నప్పటికీ... ఇప్పటికే ఈ పథకంలో ఉన్న ఒక నిబంధన మాత్రం భీమా లబ్ధిదారులకు అడ్డంకిగా మారింది. పథకంలో లబ్ధిదారుడైన ఎవరైనా వాహన డ్రైవర్ మరణిస్తే అతని డ్రైవింగ్ లైసెన్స్ విధిగా దరఖాస్తుకు జత చేయాలనే నిబంధన పెద్ద అడ్డంకిగా మారింది. ఈ నిబంధన ప్రకారం కేవలం డ్రైవింగ్ లైసెన్స్ అందుబాటులో లేని కారణంగా ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 380 కుటుంబాలకూ భీమా నష్ట పరిహారాలను చెల్లించకుండా ప్రభుత్వం కొర్రీ వేసి కూర్చుంది. దీంతో ఆ పథకం లబ్ధిదారుల్లో ఆందోళన అధికమైంది. మరణించిన డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ పూర్తి కాకపోవడం, పూర్తయినప్పటికీ అతని మరణం కారణంగా ఆ డ్రైవింగ్ లైసెన్స్ ఎక్కడ ఉందో కుటుంబీకులు కనుగొనలేని పరిస్థితుల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బీమా పరిహారం పొందడానికి మిగతా అన్ని అర్హతలు, సంబంధిత ధృవపత్రాలు దరఖాస్తుతో ఆయా సచివాలయాలకు సకాలంలో సమర్పించి నప్పటికీ కేవలం ఒకే ఒక్క డ్రైవింగ్ లైసెన్స్ ధృపత్రం సమర్పించ లేకపోయిన కారణంగా బీమా పరిహారం చెల్లింపులను ప్రభుత్వం నిలిపివేయడం బాధితుల కుటుంబాలకు ఆశనిపాతంగా మారింది. డ్రైవర్ లైసెన్సు అందుబాటులో లేనంత మాత్రాన డ్రైవర్ కాకుండా పోతాడా, బాధితులు బాధితులు కాకుండా పోతారా, వాస్తవంగా పరిహారం పొందడం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలన్న సత్సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న బీమా పథకంలో ఒకే ఒక్క డ్రైవింగ్ లైసెన్స్ లేదన్న కారణంతో భీమా చెల్లించకుండా కొర్రీవేయడం బాధితులకు నిజంగా అన్యాయం చేయడమేనని వారు వాపోతున్నారు. అందువల్ల ప్రభుత్వం బాధిత, లబ్ధిదార కుటుంబాల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని లైసెన్స్ నిబంధనను సడలించాలని కోరుతున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారు సమర్పించి నప్పటికీ, ఎవరికైనా డ్రైవింగ్ లైసెన్స్ అందుబాటులో లేకపోతే వారికి దానిని విధిగా సమర్పించాలని నిబంధనను ప్రభుత్వం మానవతా దృక్పథంతో మినహాయించి బాధిత కుటుంబాల పక్షాన ధర్మకర్తగా నిలిచి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని చంద్రన్న బీమా లబ్ధిదారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా ఏకీభవించే అభ్యుదయవాదులు సమిష్టిగా నిర్ణయం తీసుకుని సమస్యను పరిష్కార నిమిత్తం ప్రభుత్వం దృష్టికి ఏకగ్రీవంగా సంఘటితంగా తీసుకెళ్లి డ్రైవింగ్ లైసెన్స్ విధిగా సమర్పించాలనే నిబంధనను ప్రభుత్వం ఉపసంహరించే వరకు ప్రభుత్వాన్ని ఒప్పించడానికి కృషి చేయాల్సిందిగా డ్రైవింగ్ లైసెన్సులను లేని కారణంగా చంద్రన్న బీమాను పొందలేక పోయిన రాష్ట్రంలోని 380 కుటుంబీకుల్లో కొందరు తమ అభిప్రాయాన్ని పత్రికా ముఖంగా వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజాసేవలో జక్కంపూడి కి సాటిలేరు

**71 వ జయంతి వేడుకల్లో మనెల్లి వెంకట్రావు**



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చీపురుపల్లి గ్రామంలో దివంగత జక్కంపూడి రామ్మోన్‌రావు 71వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యఅనుచరుడిగా రాష్ట్ర వ్యాప్తంగా రామ్మోహన్ రావు పలు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశారని దాంతో తూర్పు గోదావరి జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు. దివంగతనేత జక్కంపూడి రామ్మోహన్‌రావు సేవలు రాష్ట్ర ప్రజలు మరువలేనివని తెలిపారు. దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మెహన్‌రావు జయంతి సందర్భంగా చీపురుపల్లి గ్రామం దళిత వాడలో ఆయనపై ఉన్న అభిమానంతో జక్కంపూడి రామ్మోహనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పలువురికి పంచడం జరిగిందని అన్నారు. జక్కంపూడి రామ్మోహన్ రావు ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సామాన్య కార్యకర్తగా తన జీవిత ప్రస్థానం ప్రారంభించి రాష్ట్ర మంత్రి స్థాయికి ఎదిగారని ఈ సందర్భంగా కొనియాడారు. మాజీమంత్రి దివంగత జక్కంపూడి రామ్మోహన రావు బలహీనవర్గాల అభ్యున్నతికి సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు. జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతంలోనైనా ప్రజలకు,కార్యకర్తలు ఏ కష్టం వచ్చినా వెంటనే అక్కడికి వెళ్లి ఆ సమస్యను పరిష్కరించే వారన్నారు. కార్మిక నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసి కార్మికుల పక్షాన నిలబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మనెల్లి మరియమ్మ,బుక్యా లక్ష్మీ, వడితే పార్వతి,ఎడ్ల నాగరాజు,డొక్కా పుల్లయ్య, వేములూరి పుల్లయ్య,పెద్దె నాగయ్య,కుక్క శేషారావు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం.

జాతీయ మానసీక ఆరోగ్యం అవగాహనా దినం ను పురస్కరించుకొని జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రీవెన్షన్ యూనిట్ అమలాపురం మరియు ఏరియా హాస్పిటల్ అమలాపురం మానసీక విభాగం సంయుక్త భాగస్వామ్యం తో మానసీక ఆరోగ్యం అవగాహనా డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది , అమలాపురం ఏరియా హాస్పిటల్ మానసీక విభాగం కౌన్సిలర్ మరియు జనకళ్యాణ్ టి. ఐ. ప్రాజెక్ట్ మేనేజర్ జి. శ్రీను ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ సిబ్బందితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. తరువాత అమలాపురం బస్టాండ్ ఏరియాలో మరియు అమలాపురం కాలేజ్ విద్యార్థులకు మానసీక ఆరోగ్యం పై అవగాహనా కల్పించటం జరిగింది. ముఖ్యం గా ఆధునిక యుగం లో ముఖ్యంగా యువత, ప్రజలు వ్యాకులత చెందటం, ఒంటరిగా గడపటం, చిన్న చిన్న విషయాలకు చనిపోవాలి అనుకోవటం, ఒక్కొక్కసారి లేని పోనీ మాటలు వినపడుతున్నాయి అనుకోవటం, ఉన్మాదం గా పవర్తించటం వంటివి ఎక్కువగా జరుగుతున్నాయి అని, మరీముఖ్య%శీ%గా వ్యాసనాలకు లోనివటం వంటివి ఎక్కువగా జరుగుతున్నాయి అని, ఇట్లాంటి వారు కనిపిస్తే వారిని అమలాపురం మానసీక వీ భాగానికి పంపించి తగు చీకిత్స అధించగలిగేతే వారు మనిషేకంగా ఆరోగ్య వంతులుగా ఉంటారు అని తద్వారా మానసీక ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించావచ్చు అని మాట్లాడటం జరిగింది .తరువాత జనకళ్యాణ్ టి ఐ ప్రాజెక్ట్ తరపున హెచ్ ఐ వి /ఎయిడ్స్ పై యువతకు అవగాహనా కల్పించటం జరిగింది. ఈ మానసీక ఆరోగ్య దినం అవగాహన కార్యక్రమం లో జనకళ్యాణ్ టి ఐ స్టాఫ్ ఏ ఎన్ ఏం వెంకట రమణి, ఔట్రీచ్ వర్కర్స్ శాంతి, సత్యనారాయణ,జ్యోతి, పీర్ ఎడ్యుకేటర్స్ గుర్రాల అమల,శ్యామల , రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీలో మహాధర్నాలో జాతీయ బీసీ నాయకులు...

**- బీసీ బిల్లుకు ఎవరైతే సహకరిస్తారో వారిని ప్రధానమంత్రి చేయాలి.**
**- బడ్జెట్లో బీసీ లకు అతితక్కువ కేటాయించడం బీసీలను అవమానించినట్టే.**
**- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.**
**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత.**



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:స్థానిక సంస్థల్లో బీసీలకు ,మహిళలకు ఉన్న రిజర్వేషన్ ఆధారంగా చేసుకుని పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టవచ్చు.అదేవిధంగా గత పార్లమెంటు 2023 లో ఆమోదించిన మహిళా బిల్లు 2024 ఎన్నికల్లో అమలు చేయవచ్చు. ప్రత్యేకంగా మరలా జనగణన చేయనవసరం లేదు. రాజ్యాంగంలో రిజర్వేషన్లు ఎక్కడా ఇంత పరిధి దాటి ఇవ్వకూడదు అని చెప్పలేదు. దామాషా పద్ధతిలోగత వైసిపి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ లకు 50 శాతం ఇద్దామని ప్రతిపాదిస్తే కోర్టు అభ్యంతరం చెప్పడంతో బీసీ లకు 27 శాతంతో సరిపెట్టవలసి వచ్చింది. ఆర్థికముగా వెనుకబడిన వారికోసం తప్పనిసరిగా రిజర్వేషన్ అవసరం. వారికి ఇచ్చిన 10 శాతంతో 50 శాతం రిజర్వేషన్ అధిగమించినపుడు, మన దేశ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ లకు దామాషా పద్ధతిలో రిజర్వేషన్ కల్పించడంలో కోర్టు అభ్యంతరం చెప్పడం అన్యాయం.అదేవిధంగా ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో 48 లక్షల కోట్ల దేశ బడ్జెట్ లో బీసీ సంక్షేమానికి కేవలం 2 ,400 కోట్లు మాత్రమే కేటాయించడం చాలా బాధాకరం. రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లకు ప్రత్యేక బీసీ సంక్షేమ శాఖ ఉండగా కేంద్రంలో బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేక పోవడం బిసిల సంక్షేమం పట్ల రాజకీయ పార్టీలకు చిత్త శుద్ధి లేక పోవడమే.దేశ జనాభాలో56 శాతం పైగా ఉన్న బీసీ లు అసెంబ్లీ మరియు పార్లమెంట్ లో 15 నుండి 18 శాతం మాత్రమే ఉండటం బీసీ లకు రాజ్యాధికారంలో ఎంత అన్యాయం జరుగుతుంది తెలియచేస్తుంది. సమగ్ర కులజనగణన, బీసీ బిల్లు మాత్రమే బీసీల ఆర్థిక, రాజకీయసాధికారతకు సోపానాలుఈ కార్యక్రమాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జు సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు,ఈకార్యక్రమాని కి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్ రావు,బాబురావు, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీ వీ.హెచ్ హనుమంతరావు, బిసి నాయకులు గుజ్జు కృష్ణ,నీలం వెంకటేష్,లాకా వెంగళరావు, రామ కృష్ణ,తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకురాలు మట్ట జయంతి గౌడ్,జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లెపల్లి సుభాషిణి,బీసీ నాయకులు బూడిద శరత్ కుమార్, పెంకే మారేష్, పెంకే శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ మహేష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



# రత్నగిరిపై ఆధ్యాత్మిక సౌరభం

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరంలోని శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో సత్యదేవుని 134వ ఆవిర్భావ దినోత్సవం (జయంత్యుత్సవం) సందర్భంగా రత్నగిరిపై మంగళవారం ఆధ్యాత్మిక సౌరభం వెల్లి విరిసింది. వివిధ వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ప్రత్యేక శోభను సంతరించుకుంది. సత్యదేవుని జన్మ నక్షత్రం 'మఖ' కూడా మంగళవారం రావడంతో సత్యదేవునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు స్వామివారి ఆయుష్య హెూమం, పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది వేడుకల్లో ప్రధానంగా స్వామివారి దేవేరి అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారికి దాత, శ్రీలలితా రైస్ ఇండస్ట్రీ అధినేతల్లో ఒకరైన మట్టే సత్యప్రసాద్, కమల దంపతులు రూ.1.5 కోట్ల వ్యయంతో తయారు చేయించిన వజ్ర కిరీటం, స్వామి, అమ్మవార్లకు వజ్ర కర్ణా భరణాలు అలంకరించడంతో ప్రత్యేక శోభతో స్వామి, అమ్మవారు ప్రకాశించారు. ఘనంగా జన్మ నక్షత్ర పూజలు, అభిషేకంరత్నగిరివాసుడు సత్యదేవుని 134వ ఆవిర్భావ దినోత్సవం శ్రావణశుద్ధ విదియ సందర్భంగా మంగళవారం రత్నగిరిపై ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున రెండు గంటలకు సత్యదేవుని ఆలయం తెరచి పూజలు నిర్వహించారు. మూడు గంటల నుంచి ఉదయం ఐదు గంటల వరకూ ప్రధానాలయంలోని సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారు, శంకరుని మూలవిరాట్‌లకు పంచామృతాలతో పండితులు అభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి, అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలతో, స్వామి, అమ్మవార్లను వజ్ర కిరీటాలు, వజ్ర కర్ణాభరణాలతో, సుగంధ భరిత పుష్పాలతో అలంకరించి పూజించారు. అనంతరం ఉదయం 7%-%30 గంటల నుంచి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించారు. దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, స్వామి, అమ్మవార్లకు వజ్ర కిరీటాలు, వజ్ర కర్ణాభరణాలు చేయించిన దాత మట్టే సత్యప్రసాద్ దంపతులు,



బంధుమిత్రులతో కలిసి అభిషేకంలో పాల్గొన్నారు17 మంది పండితులకు సత్కారంసత్యదేవుని జయంత్యుత్సవాలలో భాగంగా 17 మంది పండితులను ఘనంగా సత్కరించారు. సత్కారం పొందిన వారిలో వేద పండితులు విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి, కడియాల సీతారామ ఘనాపాఠి, గుళ్లపల్లి వేంకట నాగ శ్రీరామ అవధాని, శ్రీపాద వేంకట్రామ సుబ్రహ్మణ్యం, దెందులూరి రామేశ్వర శర్మ, కోట రాంబాబు శర్మ ఉన్నారు. దేవస్థానం విశ్రాంత వేదపండితులు ముష్టి కామశాస్త్రి, చింతా చలపతి అవధాని, విశ్రాంత ప్రధానార్చకులు ఇంద్రగంటి గోపాలకృష్ణ శాస్త్రి, నాగాభట్ల సత్యనారాయణ, విశ్రాంత అర్చకులు గాడేపల్లి సత్యనారాయణ, శేషగిరి, దేవస్థానం వైదిక సలహాదారు నాగాభట్ల కామేశ్వరశర్మ, విశ్రాంతి కల్యాణబ్రహ్మ ముత్య సత్యనారాయణ, పురోహితులు పాలంకి సత్యనారాయణ, మొక్కరాల వేంకట్రావు, ఛామర్తి సత్యనారాయణలను ఈఓ దుశ్శాలువా, నగదు పారితోషికం, స్వామివారి ప్రసాదం ఇచ్చి ఘనంగా సత్కరించారుపల్లకీపై ఘనంగా సత్యదేవుని ఊరేగింపవర్షం కారణంగా ఆలయ ప్రాంగణంలో రథోత్సవం నిర్వహించడానికి అవకాశం లేకపోవడంతో సత్యదేవుడు, అమ్మవారిని పల్లకీలో ఆలయం లోపల ప్రాకారంలో ఘనంగా ఊరేగించారు. కార్యక్రమం అనంతరం స్వామి, అమ్మవార్లకు నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం వేద పండితులు గొల్లపల్లి ఘనాపాఠి, గంగాధరబట్ల గంగబాబు, చిట్టి శివ, ముష్టి పురుషోత్తం, ప్రధానార్చకులు ఇంద్రగంటి నర్శింహమూర్తి, కోట సుబ్రహ్మణ్యం, అర్చకులు ఇంద్రగంటి వేంకటేశ్వర్లు, దత్తు శర్మ, సుధీర్, కల్యాణబ్రహ్మ ఛామర్తి కన్నబాబు, పురోహితులు నాగాభట్ల రవిశర్మ, పాలంకి పట్టాభి, అంగర సతీష్ నిర్వహించారు. సత్యదేవుని ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్యదేవుని ఆలయ ప్రాంగణాన్ని రంగు రంగుల పుష్పమాలలతో సుందరంగా అలంకరించారు. స్వామివారి ఆలయానికి విచ్చేసిన భక్తులు ఈ అలంకరణల వద్ద ఫొటోలు దిగారుస్వామి, అమ్మవార్ల అభిషేకాలకు ముందు అమ్మవారి వజ్ర కిరీటానికి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేయించారు. మహన్యాసంలో కూడా కిరీటాన్ని ఉంచి దాత మట్టే సత్యప్రసాద్ దంపతులతో పూజలు చేయించారు. కార్యక్రమాల అనంతరం దాత దంపతులకు వేద పండితులు ఆశీస్సులు అందచేసి స్వామివారి ప్రసాదాలు బహూకరించారు. అనివేటి మంటపంలో ఉదయం 11 గంటలకు ఆయుష్యహెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం సత్యదేవుడు, అమ్మవారికి పండితులు నీరాజనం, మంత్రపుష్పం సమర్పించారు. కాయం ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు. దేవస్థానం ఈఓ కె.రామచంద్రమోహన్, డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఘనంగా సత్యదేవుని ఆవిర్భావ దినోత్సవంస్వామివారి మూలవిరాట్‌కు పంచామృత అభిషేకం వజ్ర కిరీటాలంకరణలో స్వామి, అమ్మవార్ల దర్శనంఘనంగా ఆయుష్య హెూమం,పూర్ణాహుతిజివేద పండితులువిశ్రాంత వైదిక సిబ్బందికి సత్కారఅమ్మవారి వజ్ర కిరీటం, కర్ణాభరణాల బరువు 739.555 గ్రాములువజ్ర కిరీటం, కర్ణాభరణాల తయారీలో 720.479 గ్రాముల బంగారం, 85 క్యారట్స్ బరువు కలిగిన 5,861 వజ్రాలు, 10.38 క్యారెట్స్ బరువు కలిగిన పచ్చలు, కెంపులు వాడారు. సత్యదేవుని వజ్ర కిరీటంలో 656 గ్రాముల బంగారం, 114.41 క్యారెట్స్ బరువు కలిగిన 3,764 వజ్రాలు, 14.97 క్యారెట్స్ బరువు గల కెంపులు, పచ్చలు ఉపయోగించినట్టు దాత తెలిపారు

# గ్రీవెన్స్‌కు 150 అర్జీలు



(రాజమహేంద్రవరం): కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్) ద్వారా ప్రజల నుంచి 150 అర్జీలు స్వీకరించామని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు తెలిపారు. రెవెన్యూ 42, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి 26, హెూం 25, వైద్య, ఆరోగ్యం 16, మున్సిపాలిటీ 10, ఇతర శాఖలకు సంబంధించి 41 అర్జీలు వచ్చాయని వివరించారు. వీటిలో 139 ఆన్‌లైన్‌లో, 11 ఆఫ్‌లైన్‌లో నమోదు చేశామని చెప్పారు. ఈ అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కోనేరు రంగారావు కమిటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.కృష్ణానాయక్, పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ వి.స్వామినాయుడు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి.రాధిక తదితరులు పాల్గొన్నారు. కంబాలచెరువు (రాజమహేంద్రవరం): జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఏఎస్పీ ఎస్ఆర్ రాజశేఖరరాజు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వచ్చిన ప్రజల నుంచి 27 ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని పరిశీలించి, వారి సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో నేరుగా జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదీల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. కుటుంబ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవా సంస్థకు పంపించి తగిన కౌన్సెలింగ్ ఇప్పించాలని సూచించారు. రాజమహేంద్రవరం రూరల్ : గత నెలలో కురిసిన అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతుల జాబితాను రైతు సేవా కేంద్రాల వద్ద ఉంచామని జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు తెలిపారు. ఆయా సేవా కేంద్రాల వద్ద రైతులు ఈ నెల తొమ్మిదో తేదీ వరకూ తమ పేర్లు సరిచూసుకుని, అభ్యంతరాలుంటే తెలపాలని కోరారు. తొర్రేడు రైతు సేవా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సోషల్ ఆడిట్ గ్రామసభలో ఆయన మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి భీమరాజు తదితరులు పాల్గొన్నారు. తలుపులమ్మ అమ్మవారికి ఆషాఢ మాసంలో రూ.1.29 కోట్ల ఆదాయం లభించిందని ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్, లోవ దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెన్మెత్స విశ్వనాథరాజు తెలిపారు. వేళంగి, సిరిపురం గ్రూప్ టెంపుల్స్ గ్రేడ్%-%1 ఈఓలు ఎంఎం వీరభద్రరావు, ఎం.సూర్యమణి పర్యవేక్షణలో లోవ దేవస్థానంలో హుండీలను సోమవారం తెరచి నగదు లెక్కించారు. ఆషాఢ మాసం మొత్తం కలిపి చిల్లర నాణేలు రూ.1,68,004, నగదు రూ.51,93,956 వెరసి రూ.53,61,960 ఆదాయం లభించిందన్నారు. అలాగే లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.24,25,800, పులిహెూర ప్రసాదాలకు రూ. 4,54,760, పూజా రుసుములు రూ.18,21,250, కేశఖండన శాలకు రూ.1,89,930, వాహన పూజలకు రూ.46,330, కాటేజీలు, పొంగలి షెడ్లు, వసతి గదుల అద్దెలుగా రూ.11,27,000, జీఎస్టీ రూ.66,858, విరాళాలుగా రూ.14,25,277, శాశ్వత సేవలకు రూ.11,500 కలిపి మొత్తం రూ.1,29,37,665 ఆదాయం లభించిందని వివరించారు. గత ఏడాది ఆషాఢ మాసోత్సవాల కంటే ఈసారి ఆదాయం రూ.17 లక్షల అధికంగా వచ్చిందన్నారు. ఆషాఢం ఐదు వారాల్లో 4 లక్షల మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని విశ్వనాథరాజు వివరించారు. హుండీల నగదు లెక్కింపులో దేవస్థానం సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు

## లెక్చరర్లకు బాబు మార్కు పాఠం



కాకినాడ: 'కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తాం. ఉద్యోగులందరికీ ఠంచన్‌గా ఒకటో తేదీనే జీతాలు అందజేస్తాం. కూటమి ప్రభుత్వానికి మీరంతా అండగా నిలబడండి'. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను చంద్రబాబు ఇటువంటి ఆర్భాటపు ప్రచారంతో ఊరూ వాడా ఊదరగొట్టారు. బాబు మాటలను నమ్మి ప్రజలు ఓటేశారు. గద్దెనెక్కి రెండు నెలలు దాటిపోయినా కాంట్రాక్ట్ లెక్చరర్ల ఇబ్బందులు పట్టించుకోలేదు. వారు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలు నీరుగారిపోయాయి. కాంట్రాక్ట్ పొడిగింపు ఉత్తర్వులు ఇవ్వకపోగా నెలనెలా క్రమం తప్పకుండా ఇస్తామన్న జీతాలు కూడా ఇవ్వకుండా తమ కుటుంబాలను నిలువునా దగా చేశారని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రమబద్ధీకరణ మాట దేవుడెరుగు కనీసం సర్వీసు పొడిగింపు ప్రక్రియను కూడా గాలికొదిలేశారని చంద్రబాబుపై అధ్యాపకులు మండిపడుతున్నారు. చంద్రబాబును నమ్మి మరోసారి మోసపోయామంటూ అధ్యాపకులు కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు. సర్వీసు క్రమ బద్ధీకరణ లేకపోగా ఎన్నికల పుణ్యమా అంటూ నిలిచిపోయిన రెండు నెలలు, చంద్రబాబు గద్దెనెక్కాక రెండు నెలలు కలిపి నాలుగు నెలలుగా వేతనాలు లేక అప్పులతో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని అధ్యాపకులు కంటతడి పెడుతున్నారు. ఎక్కడైనా ఎవరైనా పచారీ సామాన్లు, ఇంటి అద్దెలు, కేబుల్ బిల్లులు చెల్లించడానికి జీతం రాలేదంటే ఒక నెల అంగీకరిస్తారు. నమ్మకం ఉంటే రెండో నెల ఇస్తారు. కానీ నాలుగు నెలలు అప్పులంటే ఎవరు మాత్రం ఇస్తారని అధ్యాపకులు ప్రశ్నిస్తున్నారు. విభజిత రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ఎక్కడా కనిపించకుండా ప్రతి ఉద్యోగికి వేతనం ఒకటో తేదీ నాడే ఠంచన్‌గా చెల్లిస్తామన్న చంద్రబాబు మాట నీటిమూటగా మిగిలిపోయిందని అధ్యాపకులు కన్నెర్ర చేస్తున్నారు. నమ్మలేం నమ్మలేం అనుకుంటూనే చంద్రబాబు మాటలు నమ్మి మరోసారి మోసపోయామని కాంట్రాక్ట్ లెక్చరర్‌లు గగ్గోలు పెడుతున్నారు. గతంలో ఇవే డిమాండ్‌లపై రాజమహేంద్రవరంలో ఆందోళన చేస్తున్న సమయంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు తమ శిబిరం వద్దకు వచ్చి మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు తమ గోడు పట్టించుకోవడం లేదంటున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మొదలైన దగ్గర నుంచి జూనియర్ కాలేజీల్లో కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేసే లెక్చరర్‌లు, గెస్ట్ ఫ్యాకల్టీలకు జీతాలు నిలిచిపోయాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంతటా కాంట్రాక్ట్ లెక్చరర్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3,618 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా కాంట్రాక్ట్ లెక్చరర్‌లు 241, గెస్ట్ ఫ్యాకల్టీలు 47 మంది విధులు నిర్వహిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో గతేడాది అక్టోబర్ 22న జీవో నంబర్ 114 ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ ప్రకటనతో ఎన్నో ఏళ్లుగా క్రమబద్ధీకరణ కోసం వేయికళ్లతో ఎదురుచూస్తోన్న కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ బతుకులు మారుతాయని చాలా సంతోషపడ్డారు. పరిపాలనా ప్రక్రియ పూర్తి అయ్యే సరికి సార్వత్రిక ఎన్నికలు వచ్చేశాయి. ఈ విషయమై నాటి సీఎం జగన్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా సానుకూలంగా స్పందించి ప్రభుత్వం రాగానే క్రమబద్ధీకరణకు చట్టబద్ధత తీసుకువస్తామని చెప్పారు. ఎన్నికలు ముగిశాయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 41 జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 288 మంది ఆశలు ఆవిరైపోయాయి. చంద్రబాబు సర్కార్ అధ్యాపకుల కాంట్రాక్ట్ పొడిగింపునకు ఉత్తర్వులు ఇవ్వ లేదు. గత మే నెల నుంచి జీతాలు కూడా ఇవ్వక పోవడంతో అధ్యాపకులు కన్నీరు పెట్టుకుంటున్నారు. కాంట్రాక్టు లెక్చరర్ల ఒప్పంద గడువును కొత్త విద్యా సంవత్సరానికి పునరుద్ధరించాల్సి ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. గతంలో అధ్యాపకుల వేతనాలు నామమాత్రంగా ఉండి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారు. 2019లో జగన్‌మోహన్‌రెడ్డి కాంట్రాక్ట్ అధ్యాపకులు ఎదుర్కొంటోన్న ఇబ్బందులను గుర్తించి పీఆర్సీ వర్తింపజేయడం రాష్ట్ర చరిత్రలో సాహసోపేతమై నిర్ణయంగా భావించారు. అప్పటి వరకు రూ.37,100 ఉన్న వీరి జీతాలు ఒకేసారి రూ.20,000 పెరగడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అంటే కాంట్రాక్ట్ అధ్యాపకుని వేతనం ఒకేసారి రూ.57,100 అయ్యింది. 2000లో చేరిన కాంట్రాక్ట్ అధ్యాపకులకు రెండు పుష్కరాల కాలం తరువాత జగన్ ప్రభుత్వంలో వెలకట్ట లేని మేలు జరిగింది. 2019 ముందు కాంటాక్ట్ అధ్యాపకులకు విద్యాసంవత్సరంలో 6 నుంచి 9 నెలలు మాత్రమే కాంట్రాక్ట్ కాలపరిమితి ఉండేది. ఏడాదంతా పనిచేసినా జీతాలు మాత్రం ఆరు నుంచి తొమ్మిది నెలలకే సరిపెట్టేసే దుస్థితి. అలా వారి కష్టాన్ని ప్రభుత్వాలు దోచుకున్నాయి. విద్యాసంవత్సరం ముగిసిన అనంతరం కూడా కాంట్రాక్ట్ అధ్యాపకులతో పనులు చేయించుకునే వారు. కానీ జీతాలు మాత్రం ఎగ్గొట్టే వారు. ఈ నేపథ్యంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనా కాలంలో అధ్యాపకులకు విద్యా సంవత్సరానికే పరిమితం కాకుండా 12 నెలల కాలానికి కాంట్రాక్ట్ వర్తించేలా ఆదేశాలు ఇచ్చారు. 2019 నుంచి ఏటా క్రమం తప్పకుండా జూన్ ఒకటో తేదీ లోపే అధ్యాపకుల కాంట్రాక్ట్‌ను పునరుద్ధరిస్తూ వచ్చారు. జగన్ నిర్ణయం అంత వరకూ జీతాలందక ఇబ్బందులు ఎదుర్కొంటోన్న అధ్యాపకుల నెత్తిన పాలుపోసినట్టయ్యింది.

## కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పరిశీలన : డీఎస్పీ, సీఐ



-కడియం (తూర్పు గోదావరి) : నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని కడియం సిఐ బి.తులసీధర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కడియం దేవీ సెంటర్, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను, గ్రామ ఉప సర్పంచ్ వెలుగుబంటి నానీ తో కలిసి పరిశీలించారు. గతంలో పోలీసులు, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కెమెరాలు చాలా కాలం గా నిర్వహణ లోపంతో పనిచేయకపోవడం గమనించి న నాని సుమారు పది వేల రూపాయలు ఖర్చు చేసి వాటిని పునరుద్ధరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ %ౌ% ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి స్వీయ రక్షణ కోసం ఆయా గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . అనంతరం రాజమహేంద్రవరం సౌత్ జోన్ డీఎస్పీ అంబికా ప్రసాద్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సుమారు 80 ద్వి చక్ర వాహనాలు తనిఖీ చేశారు. సుమారు 30 వాహనాలకు సంబంధించి 15 వేలు రూపాయలు అపారధ రుసుము విధించారు. అలాగే 1 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడంతో బాటుగా మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అంబికా ప్రసాద్ మాట్లాడుతూ యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మత్తుపదార్థాలకు అలవాటు పడి బంగారు భవిత్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. అలాగే వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన భాద్యత తల్లిదండ్రులపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు టి.దుర్గాప్రసాద్, కృష్ణ సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

## జక్కంపూడి జయంతి మెగా రక్తదాన శిబిరం

కడియం (తూర్పు గోదావరి) : మండలంలోని బుర్రిలంక గ్రామంలో వైసీపీ యువ నాయకులు కొత్తపల్లి శివాజీ, కొత్తపల్లి మూర్తి సోదరుల ఆధ్వర్యంలో మంగళవారం జనయోధుడు, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు 71వ జయంతి సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి చెల్లిబోయిన వేణు, మాజీ ఎమ్మెల్యే జక్కన్నపూడి రాజా హాజరయ్యారు. ముందుగా జక్కంపూడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొత్తపల్లి సోదరులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా మంత్రి చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ %ౌ% జక్కంపూడి రామ్మోహన్ రావు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. గత 14 సంవత్సరాలుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొత్తపల్లి శివాజీ, మూర్తిలను ఆయన అభినందించారు. రాజమహేంద్రవరం వైయస్సార్ జక్కంపూడి బ్లడ్ బ్యాంక్ వైద్యుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, దుల్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, పల్లసుబ్రహ్మణ్యం, సాపిరెడ్డి సూరిబాబు, తిరుమలశెట్టి శ్రీను, ఊటుకూరి శైలజ, గాద రామకఅష్ణ, రత్నం కఅష్ణ, ముత్యం జగదీష్, పంతం రాము, గాద సుబ్రమణ్యం, బుడ్డిగ పండు, దాసరి శ్రీను, జక్కంపూడి అభిమానులు వైసీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక మాయం!

### 6 వేల టన్నులు పైగా ఇసుక ఏమైనట్టో!


### మైనింగ్ అధికారుల లెక్కకు.. ఉన్న ఇసుకకు కానరాని పొంతన

పెరవలి: కొండలా ఉండే ఇసుక గుట్ట క్రమంగా కరిగిపోయింది.. అమ్మింది కొంత.. అమ్ముకున్నది కొంత.. ఎగరేసుకుపోయింది మరికొంత.. ఈ క్రమంలో పెద్ద మొత్తంలో ఇసుక మాయమైందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అధికారులు చెబుతున్న లెక్కలకు.. కళ్ల ముందు కనిపిస్తున్న వాస్తవానికి పొంతన కుదరకపోవడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. దీనికి సంబంధించిన వివరాలివీ..గోదావరి వరదలు, భారీ వర్షాల సమయంలో ఇసుకకు కొరత రాకూడదనే సదుద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో పెరవలి మండలం ఉసులుమర్రు వద్ద భారీగా ఇసుక నిల్వ చేశారు. గత నెల 9వ తేదీకి ముందు ఇక్కడ జిల్లా మైనింగ్ అధికారులు లెక్కలు వేసి, 33,065 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు ఉన్నట్లు ప్రకటించారు. ఆమేరకు లిఖిత పూర్వకంగా రాసి స్థానిక అధికారులకు అప్పగించారు. అనంతరం ఇక్కడ గత నెల 9న ఇసుక అమ్మకాలు ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ నెల 4వ తేదీ వరకూ ఉసులుమర్రు స్టాక్ పాయింట్ వద్ద 16,338 మెట్రిక్ టన్నుల ఇసుక విక్రయించినట్లు డిప్యూటీ తహసీల్దార్ సన్నిబాబు తెలిపారు. ఇంత వరకూ బాగానే ఉన్నా అసలు కథ ఇక్కడే మొదలైంది. అధికారుల లెక్కల ప్రకారం చూస్తే ఇక్కడ ఇంకా 16,727 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండాలి. కానీ, వాస్తవంగా అంత కనిపించడం లేదు. ఉన్న ఇసుక సుమారు 10 వేల టన్నులు మాత్రమే ఉంటుందని ఇక్కడి అధికారులు తాజాగా అంచనాకు వచ్చారు. మిగిలిన 6,727 మెట్రిక్ టన్నుల ఇసుక ఏమైందనేది తెలియక.. ఉన్నతాధికారులు అడిగితే ఏం చెప్పాలో తెలియక స్థానిక అధికారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఇసుక నిల్వలు నాలుగైదు రోజులు మాత్రమే వస్తాయని స్థానిక లారీ డ్రైవర్లు, అధికారులు చెబుతున్నారు. ఇక్కడ రోజుకు 100 నుంచి 110 లారీల (12 నుంచి 20



టన్నుల సామర్థ్యం) వరకూ ఇసుక ఎగుమతులు జరుగుతున్నాయి. ఉన్న ఇసుక 500 లారీలకు మాత్రమే సరిపోతుందని తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయం జిల్లా ఉన్నతాధికారులకు చెప్పగా.. ఏమాత్రం తేడా వచ్చినా అందుకు స్థానిక అధికారులదే బాధ్యత అని వారు స్పష్టం చేయడంతో ఏం చేయాలో తెలియక హడలెత్తుతున్నారు. ఒకవేళ స్థానిక అధికారులు కక్కుర్తి పడి, ఈ 25 రోజుల్లో 50 లారీల ఇసుక అక్రమంగా తరలించేశారని అనుకున్నా సుమారు 1,000 టన్నుల ఇసుక తేడా రావాలి. కానీ, ఏకంగా 6,727 టన్నుల తేడా రావడం స్థానిక అధికారులను ఆందోళనకు గురిచ ఏస్తోంది. మొదట్లో మైనింగ్ అధికారులు రెండు రోజులు కొలతలు వేసి, మరో మూడు రోజులు లెక్కలు కట్టిన తర్వాతే ఇసుక నిల్వలను ప్రకటించారు. దీంతో వారి లెక్కలు సరిగ్గానే ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ లెక్కలు, అమ్మకాల మధ్య ఇసుక ఏమైందో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకులను స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష




-రాజమహేంద్రవరం రూరల్ఆగస్టు 15న ఆర్ట్స్ కళాశాల మైదానంలో స్వాతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలూ తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో వేడుకల నిర్వహణకు సంబంధించి ఏఎస్‌పి ఎస్ఆర్.రాజశేఖర్, ఇన్‌ఛార్జి జెసి, డిఆర్ఒ జి.నరసింహులు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఆగస్టు 15 వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా శాఖల పరిధిలో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలని సూచించారు. అవార్డుకు గౌరవం పెరిగే విధంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని మాత్రమే గుర్తించి పేర్లను ఈ నెల 10వ తేదీలోగా పంపించాలన్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు, విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాలతో కూడిన శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా విభాగాల పరిధిలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, కెఆర్‌సిసి డిప్యూటీ కలెక్టర్ నాయక్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA

# సెప్టెంబర్ 2న ఓజీ సర్‌ప్రైజ్



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులలో ఉత్సాహం రోజురోజుకు మరింత పెరుగుతోంది. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అయిన పవన్, తన అభిమానులకు ఈ సినిమా మరింత ఆస్వాదించేలాగా ఉంటుందని హామీ ఇచ్చాడు. గత ఏడాది పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన 'హంగ్రీ చీతా' టీజర్ తో ఓజీపై ఆసక్తి మరింతగా పెరిగింది. ఇందులో పవన్ కల్యాణ్ 'ఓజస్ గంభీర' అనే పాత్రలో కనిపించాడు, ఆ టీజర్‌లో చూపించిన యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సుజీత్ దర్శకత్వంలో రూపొందిన ఈ టీజర్, థమన్ అందించిన అదిరిపోయే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ తో కూడా మాంచి హిట్ అయింది. ఇప్పుడు మరోసారి అభిమానులను కదిలించడానికి, డైరెక్టర్ సుజీత్ సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కొత్త వీడియో ప్రివ్యూ పై పని చేస్తున్నట్లు తెలుస్తోంది.

# నందమూరి మోక్షజ్ఞకు జోడిగా ఖుషి



అతిలోక సుందరి శ్రీదేవి పెద్ద కుమార్తె జాన్వీకపూర్ టాలీవుడ్ లో ఘనమైన ఆరంగేట్రం చేస్తోంది. ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి అగ్ర హీరోల సరసన జాన్వీ రంగ ప్రవేశం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఇంతలోనే శ్రీదేవి రెండో కుమార్తె ఖుషి కపూర్ కూడా టాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తోందంటూ ప్రచారం సాగుతోంది. తాజా ఊహాగానాల ప్రకారం.. నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ సరసన ఆరంగేట్రం చేయడానికి చర్చలు జరుపుతోందని తెలుస్తోంది. ప్రస్తుతం చర్చలు ప్రాథమిక దశలో ఉన్నాయి. సెప్టెంబర్ 1న మోక్షజ్ఞ తొలి చిత్రంపై అధికారిక ప్రకటన వెలువరించనుండగా, సెప్టెంబర్ 6న గ్రాండ్ గా లాంచ్ కానుంది. ఈ చిత్రానికి హనుమాన్ ఫేమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించనున్నారు. ఖుషి ఇప్పటికే హిందీలో 'ది ఆర్చీస్' అనే వెబ్ సిరీస్ లో నటించింది. అలాగే రెండు హిందీ చిత్రాల్లోను నటిస్తోంది. తదుపరి టాలీవుడ్ ఎంట్రీపై పక్కా ప్రణాళికతో సిద్ధమవుతోంది. మరోవైపు ఖుషి కపూర్ సోషల్ మీడియా క్వీన్ గా, మ్యాగజైన్ కవర్ గాళ్‌గా యువతరంలో గిలిగింతలు పెడుతోంది. తాజాగా బ్రైడల్ ఆసియా కవర్ పేజీపై ఖుషి స్టన్నింగ్ లుక్ తో కనిపించింది. ముఖ్యంగా సోదరి జాన్వీతో పోటీపడుతూ తన గ్లామర్ ని ఆవిష్కరించేందుకు ఖుషి సిద్ధంగా ఉందని అర్థమవుతోంది. ఖుషి తొలి నుంచి తనను గ్లామరస్ క్వీన్ గా ఎలివేట్ చేసుకునేందుకే ఆసక్తిగా ఉంది. తన సోషల్ మీడియాల్లో హాట్ ఫోటోషూట్లకు యూత్ లో భారీ ఫాలోయింగ్ ఉంది. మరోవైపు ఖుషి కపూర్ తన సహనటుడు వేదాంగ్ రైనాతో ప్రేమలో ఉందంటూ ప్రచారం సాగుతోంది. దీనిపై అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు.

# చూపు తిప్పునివ్వని సన్నీ మరో బోల్డ్ షో



ప్రపంచ వ్యాప్తంగా కుర్రకారుకు సుపరిచితురాలు అయిన సన్నీ లియోన్ గత దశాబ్ద కాలంగా బాలీవుడ్ కే పరిమితం అయ్యింది. పూర్వాశ్రమంలో ఆమె చేసిన సినిమాలు సిరీస్ ల వల్ల వరల్డ్ ఫేమస్ అయ్యింది. కానీ వాటిని పూర్తిగా వదిలేసి హిందీ సినిమాల్లో నటిగా సెటిల్ అయ్యింది. గతంలో ఆమె చేసిన సినిమాల తాలూకు ఇమేజ్ వల్ల బాలీవుడ్ లో ఎన్నో సినిమాల్లో ఆఫర్లు వచ్చాయి. ఇప్పటికి కూడా బిజీ బిజీగానే బాలీవుడ్ ఇండస్ట్రీలో కొనసాగుతోంది. హిందీ సినిమాల్లోనే కాకుండా టాలీవుడ్ మరియు కోలీవుడ్ సినిమాల్లో కూడా నటించిన సన్నీ లియోన్ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. దాదాపుగా 56 మిలియన్ ల ఫాలోవర్స్ ను ఇన్‌స్టాలో కలిగి ఉన్న సన్నీ లియోన్ అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా చూపు తిప్పుకోనివ్వదు. తాజాగా మరోసారి కంటికి ఇంపైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెటిజన్స్ దృష్టిని ఆకర్షించింది. సహజంగానే చాలా బోల్డ్ అందాలను షేర్ చేసే సన్నీ లియోన్ ఈసారి అంతకు మించి అన్నట్లుగా మెరిసే స్కిన్ టోన్ ను ఎక్స్ పోజ్ చేస్తూ, క్లీ వేజ్ షో తో ఆకట్టుకుంది. కన్నుల విందు చేసే విధంగా సన్నీ లియోన్ అలరించింది. పర్పుల్ కలర్ మెరిసే ఔట్ ఫిట్ తో సన్నీ లియోన్ చూపరులకు కన్నుల విందు చేస్తుంది అనడంలో సందేహం లేదు. ముందు ముందు కూడా ఈ అమ్మడు ఇలాంటి షో ఫోటోలు షేర్ చేయాలని నెటిజన్స్ కోరుకుంటున్నారు. ఎప్పుడు విభిన్నమైన అందాల షో చేయడం ద్వారా వార్తల్లో ఉండే సన్నీ లియోన్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో సన్నీ లియోన్ ఫోటోలు రెగ్యులర్ గా అందాల ఆరబోత చేయడం సన్నీ లియోన్ కి కొత్తేం కాదు. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఆమె అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ తో పాటు మీడియా వర్గాల వారు కూడా కామెంట్స్ చేస్తున్నారు. సన్నీ లియోన్ ఫ్యాషన్ కి పెట్టింది పేరు అన్నట్లుగా ఔట్ ఫిట్ తో చూపరుల కన్నుల విందు చేస్తుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు, అందమైన ఔట్ ఫిట్ తో సన్నీ లియోన్ సినిమాల్లోనే కాకుండా ఇలా సోషల్ మీడియాలో కూడా రెగ్యులర్ గా ఫోటోలను షేర్ చేస్తూ మెప్పిస్తూ ఉంది. సన్నీ లియోన్ అందాల జాతరకు వరల్డ్ వైడ్ ఫ్యాన్స్ ఉంటారు... అందుకే ఈ ఫోటోలు షేర్ చేసిన కొన్ని నిమిషాల్లోనే లక్షల లైక్స్ మరియు షేర్స్ ను దక్కించుకున్నాయి. ఇక ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే ఒక వైపు హీరోయిన్ గా సినిమాలు చేస్తూ మరో వైపు ఐటం సాంగ్స్ ను కూడా చేస్తుంది. ఈ మధ్య కాలంలో ఈమె వద్దకు ఎక్కువగా లేడీ ఓరియంటెడ్ కథలు వస్తున్నాయట. ముందు ముందు ఈ అమ్మడిని వెబ్ సిరీస్ ల్లో ఎక్కువ చూసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే బుల్లి తెరపై కూడా సన్నీ సందడి చేసింది.

క్రీడా వాయిస్

# సెమీస్‌కు వినేశ్ ఫొగాట్




మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అదరగొడుతోంది. మహిళల 50కిలోల ఫ్రిస్టైల్ విభాగం క్వార్టర్స్‌లో వినేశ్ 7-5పాయింట్ల తేడాతో లివచ్ ఒక్సానా(ఉక్రెయిన్)పై విజయం సాధించింది. దీంతో ఒలింపిక్స్‌లో తొలిసారి సెమీస్‌కు దూసుకెళ్లింది. క్వార్టర్స్‌లో ఆరంభంలో వినేశ్ 4-0 పాయింట్లతో ఆధిక్యతలో నిలిచింది. ఆ దశలో ప్రత్యర్థి లివచ్ గట్టి పోటీ ఇచ్చి స్కోరును 5-4గా నిలిచింది. చివర్లో వినేశ్ పుంజుకుని విజయం సాధించింది. అంతకుముందు డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్‌కు చెందిన సుసాకీకి వినేశ్ షాక్ ఇచ్చింది. నాలుగుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన ఆమెను ప్రిక్వార్టర్స్‌లో 3-2 తేడాతో ఓడించింది. తొలుత 0-2తో వెనుకబడిన భారత రెజ్లర్ చివర్లో గొప్పగా పుంజుకుంది. ఆఖరి ఐదు సెకన్లలో మూడు పాయింట్లు సాధించి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. వినేశ్.. సెమీస్‌లో గెలిస్తే భారత్‌కు మరో పతకం ఖాయమవుతుంది. 2016 రియో ఒలింపిక్స్‌లో మోకాలికి తీవ్ర గాయమవడంతో వినేశ్ అర్ధాంతరంగా నిష్క్రమించాల్సి వచ్చింది. టోక్యోలో ఆశలు రేపినా క్వార్టర్స్‌లోనే వెనుదిరిగింది. ఇప్పుడు పతకం గెలవడానికి ఆమెకు సువర్ణావకాశం దొరికింది.

మను భాకర్‌కు నీతా అంబానీ సత్కారం

పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు సాధించిన యువ షూటర్ మను భాకర్‌ను ఐఒసి సభ్యురాలు నీతా అంబానీ సత్కరించారు. మను భాకర్‌తో పాటు పురుషుల 50మీ, రైఫిల్ ఈవెంట్‌లో కాంస్యం సాధించిన స్వప్నిల్ కుశాలేను కూడా సత్కరించారు. ఈ సందర్భంగా నీతా అంబానీ మాట్లాడుతూ ఈ ఒలింపిక్స్‌లో మన షూటింగ్ టీమ్ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిందన్నారు. 50మీ. రైఫిల్ ఈవెంట్‌లో పతకం గెలిచిన తొలి షూటర్‌గా స్వప్నిల్ కూడా చరిత్ర సృష్టించారన్నారు. స్వప్నిల్ కుశాలేకు అందరం శుభాకాంక్షలు

# ఉద్దేశ్యపూర్వకంగానే నిషాను గాయపరిచారు

## కోచ్ సంచలన ఆరోపణలు



నిషా దహియా ఓటమిపై భారత రెజ్లింగ్ కోచ్ వీరేంద్ర దహియా సంచలన ఆరోపణలు చేశాడు. ప్రత్యర్థి సోల్ గమ్ పాక్ ఉద్దేశ్యపూర్వకంగానే నిషా దహియాను గాయపరిచిందని వీరేంద్ర దహియా పేర్కొన్నాడు. "100కు 100 శాతం ఉద్దేశపూర్వకంగా ఆమె నిషాను గాయపరిచింది. ఆమెను కావాలనే గాయపరచడం అందరూ చూశారు. ఆమెకు కొరియన్ డగౌట్ నుంచి అలా చేయాలనే సూచనలు వచ్చాయి. అందుకే సోల్ గుమ్ నిషాను ఎటాక్ చేసింది. నిషా నుంచి పతకాన్ని దొచేశారుని" పీటీఐతో వీరేంద్ర దహియా చెప్పుకొచ్చాడు. ప్యారిస్ ఒలింపిక్స్ 68 కేజీల విభాగం క్వార్టర్ ఫైనల్లో భారత స్టార్ రెజ్లర్ నిషా దహియా, ఉత్తర కొరియా రెజ్లర్ పాక్ సోల్ గుమ్ 10-8తేడాతో ఓడింది. గేమ్ ఆరంభంలో ప్రత్యర్థిపై నిషా దహియా స్పష్టమైన అధిక్యంలో ఉంది. 90 సెకన్లలో ఆట ముగుస్తుందనగా నిషా కుడి చేతి వేలికి గాయమైంది. కానీ గాయం తర్వాత ప్రత్యర్థికి పోటీ ఇవ్వలేకపోయింది. దీంతో ఒక్కసారిగా నిషా దహియా కన్నీటి పర్యంతమైంది. అయితే దహియా ఓటమి పాలైనప్పటకి.. తన పట్టుదలతో అందరని మనసులను గెలుచుకుంది.

# జావెలిన్ త్రో ఫైనల్‌కు నీరజ్ చోప్రా



భారత జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా పారిస్ ఒలింపిక్స్‌లోనూ సత్తా చాటాడు. మంగళవారం జరిగిన గ్రూప్‌బి క్వాలిఫికేషన్ రౌండ్‌లో నీరజ్ తొలి ప్రయత్నంలోనే జావెలిన్‌ను 89.34మీ, దూరం విసిరి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. ఫైనల్‌కు చేరాలంటే కనీసం 84మీ. మార్క్‌ను జావెలిన్‌ను చేయాల్సి ఉండగా.. ఈ గ్రూప్‌లో నీరజ్‌దే అగ్రస్థానం. చోప్రాతోపాటు తొలి ప్రయత్నంలోనే గ్రెనెడాకు చెందిన పీటర్స్ అండర్సన్ (88.63 మీ.) రెండో స్థానం, పాకిస్థాన్‌కు నదీమ్ ఆర్షాద్(86.59మీ.) మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు. బ్రెజిల్ అథ్లెట్ డా సిల్వా లూయిజ్ మారిసియో మూడో ప్రయత్నంలో 85.91 మీటర్లు విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. మల్డోవాకు చెందిన ఆండ్రియన్ మూడో ప్రయత్నంలో (84.13 మీ) ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించాడు. ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించాలంటే జావెలిన్‌ను 84మీ. దూరం విసరాలి. 8న రాత్రి 11:55గం.కు ఫైనల్ పోటీలు జరగనున్నాయి. భారత్‌కు చెందిన మరో జావెలిన్ త్రోయర్ కిశోర్ జెనా ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయాడు. గ్రూప్‌ఎలో జెనా తొలి ప్రయత్నంలో 80.73మీ. ప్రదర్శన చేశాడు. రెండో ప్రయత్నంలో ఫౌల్ చేశాడు. మూడో ప్రయత్నంలో జావెలిన్‌ను 80.21 మీటర్లు విసిరాడు. గ్రూప్‌ఎ, బిలలో కనీసం 84మీ. జావెలిన్‌ను విసిరిన త్రోయర్ల మధ్య పతక పోటీ గురువారం జరగనుంది.

ఫైనల్‌కు చేరిన త్రోయర్లు

1. వెబెర్(జర్మనీ) 87.36మీ. 2. యేగో(కెన్యా) 85.97మీ.
3. వెడ్లెజిత్(ఛెచియా) 85.63మీ.

గ్రూప్‌బి..

1. నీరజ్ చోప్రా(భారత్) 89.34మీ. 2. ఆండర్సన్ పీటర్స్(గ్రెనెడా) 88.63మీ. 3. ఆర్షాద్ నదీమ్(పాకిస్తాన్) 86.59మీ.
4. డా సిల్వా లూయిజ్(బ్రెజిల్) 85.91మీ.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com